WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091



Facebook.varadhi telangana

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 79
సోమవారం
25.11. 2024


# ఐపీఎల్ వేలం

## రిషభ్ పంత్‌కు రికార్డు ధర

రూ.27 కోట్లకు సొంతం చేసుకున్న లఖ్‌నవూ

9 లో..

# నేనూ ఎన్‌సీసీ క్యాడెట్‌ను!

## ఆ అనుభవం నాకెంతో అమూల్యం

### వికసిత్‌భారత్‌లో యువతే కీలకం

### మన్‌కీ బాత్‌లో కాలేజీ రోజులను గుర్తుచేసుకున్న ప్రధాని

### అందరూ ఎన్‌సీసీలో చేరాలని సూచన

**ఢిల్లీ, నవంబర్24:** "ఈ రోజు ఎన్‌సీసీ దినోత్సవం. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజు. ఎన్‌సీసీ పేరు వినగానే మనందరికీ మన కాలేజీ, అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తుంటాయి. నేను కూడా ఎన్‌సీసీ క్యాడెట్‌నే. ఆ సమయంలో నేను పొందిన అనుభవం నాకెంతో అమూల్యమైంది. పూర్తి విశ్వాసంతో ఈ మాట మీకు చెబుతున్నాను. యువతలో క్రమశిక్షణ, సేవా గుణాన్ని, నాయకత్వ లక్షణాలను మరింత పెంపొందించడంలో దీని పాత్ర కీలకం" అని ప్రధాని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ తన మన్ కీ బాత్ కార్యక్రమంలో.. "దేశంలోని అనేక ప్రాంతాల్లో యువత వ్యర్థపదార్థాల నుంచి అద్భుతాలు తయారు చేస్తున్నారు. రకరకాల ఆవిష్కరణలు చేస్తున్నారు అని ఆయన వ్యాఖ్యానించారు.

మిగతా 2 లో

"మహారాష్ట్రలో విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ ఆదివారం తన నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ ద్వారా ప్రజలతో మమేకమయ్యారు. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సీసీ) డే సందర్భంగా ఆయన తన పాఠశాల రోజులను గుర్తు చేసుకున్నారు. దేశంలోని యువత కూడా ఎన్‌సీసీలో చేరాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు జనవరి 12న వివేకానంద జయంతి సందర్భంగా భారత్ మండపంలో యువజన ఆలోచనల మహాకుంభం ఉంటుందని ప్రధాని తెలిపారు. దీనికి 'డెవలప్డ్ ఇండియా యంగ్ లీడర్స్ డైలాగ్' అని పేరు పెట్టినట్లు పేర్కొన్నారు. గయానా విదేశీ పర్యటనను కూడా మోడీ ప్రస్తావించారు.



# డేటా ఎంట్రీ కీలకం

## చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

- డోల్‌లాక్, వలస వెళ్లిన వారి వివరాలు సేకరించండి
- అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం
- జార్ఖండ్ నుంచి కుటుంబ సర్వేపై వీసీ
- త్వరలో మధ్యాహ్న భోజనంపై సమీక్షిస్తామని వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 24 :** సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుందని, ఇందులో డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైనదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వొద్దని అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆయన జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర కుటుంబ సర్వే వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లుకు పలు సూచనలు చేశారు. డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైనది, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధకరించుకోవాలని,

మిగతా 2 లో

## రైతు దంపతుల ఆత్మహత్యాయత్నం

- కొనుగోలు చేసిన ధాన్యం వెనక్కి పంపడంతో మనస్తాపం
- తరుగు తీయొద్దన్నందుకు రైస్ మిల్లర్ నిర్వాకం
- సూర్యాపేట జిల్లా అన్నారం ఐకేపీ కేంద్రం వద్ద ఉద్రిక్తత

2 లో..

2 లో..

## నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

కేంద్ర మంత్రి అధ్యక్షతన అఖిలపక్షం సమావేశం

## విశ్వశాంతి కోసం మోదీ ప్రయత్నం

- అభివృద్ధిని కొన్ని శక్తులు సంహించడంలేదు
- అరాచకాలు సృష్టించేందుకు చూస్తున్నారు
- విశ్వగురువు కోసం అందరూ కలిసి పని చేయాలి
- లోక్‌మంథన్ ముగింపు వేడుకల్లో కిషన్ రెడ్డి

3 లో..

2 లో..

## పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులు నోటీసులు

అనుమతిలేకుండా ధర్నా చేశారని..

## ప్రజలను కాపాడుకునేందుకు మరో సంకల్ప దీక్ష అవసరం

- కాంగ్రెస్, బీజేపీ మెడలు వంచుదాం
- రేవంత్‌పాలనలో మళ్లీ నాటి నిర్బంధాలు
- 29న ఘనంగా రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్
- జిల్లాలకు ఇన్‌చార్జిల నియామకం
- దీక్షా దివస్‌లో కేసీఆర్‌పాల్గొడం లేదు
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్, నవంబర్ 24 :** తెలంగాణలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందు కోసం మరో సంకల్ప దీక్ష కూడా చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైందని పేర్కొ న్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజ లు కాంగ్రెస్ పాలనలో అణచివేత, భయాం దోళనకు గురవుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనలో ఉమ్మడి రాష్ట్రం నాటి నిర్బంధాలు

మిగతా 2 లో

## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కన్నుమూత

- మూడుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించిన ఊకే అబ్బయ్య
- అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో తుదిశ్వాస
- సీఎం సహా పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం

2 లో..

## లగచర్ల ఘటనలో కీలక పరిణామం

- దాడి ఘటన నిందితులతో ఎన్ హెచ్ఆర్సీ భేటీ
- సంగారెడ్డి జైలుకు జైల్లో రైతులను కలిసిన సభ్యులు
- ఘటనపై పూర్తిగా ఆరా తీసిన బృందం

3 లో..

www.varadhinews.com
వార్త వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్

# డేటా ఎంట్రీ కీలం

(మొదటిపేజీ తరువాయి)

వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీ కరించుకోవాలి అని తెలిపారు.

### త్వరలో మధ్యాహ్న భోజనంపై సమీక్ష

కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయి. ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ రకమైన సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లే కుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం, జిహెచ్ఎంసి కమిషనర్, కలెక్టర్లు పాల్గొన్నారు.

# ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కన్నుమూత

- సీఎం సహా పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం

**భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన గిరిజన నాయకుడు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య (70) తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అబ్బయ్య ఉమ్మడి ఏపీలో బూర్గంపాడు నుంచి ఓసారి, ఇల్లందు ఎమ్మెల్యేగా రెండుసార్లు పనిచేశారు. ఊకే అబ్బయ్య సీపీఐ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. తొలిసారిగా 1985లో బూర్గంపాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అనంతరం 1999లో ఇల్లందు నియోజకవర్గం నుండి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. 2009లో తెలుగుదేశం పార్టీ తరపున ఇల్లందు నుంచే పోటీ చేసి మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఆయనకు టికెట్ నిరాకరించింది. దీంతో ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. ఆ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా ఇల్లందు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయినా కాంగ్రెస్ టికెట్ నిరాకరించటంతో ఇల్లందు నుంచి ఇం డిపెండెంట్‌గా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత ఆయన కొంత కాలంగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్నారు. అనంతరం అనారో గ్యం బారిన పడిన ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పో యారు. ఆయన మృతిపై పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు.

### సీఎం రేవంత్ సహా.. పలువురు నేతలు సంతాపం తెలిపారు.

గిరిజన నాయకులు, శాసనసభ మాజీ సభ్యులు ఊకే అబ్బయ్య గారి మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు. అబ్బయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఊకే అబ్బయ్య ఉమ్మడి రాష్ట్రంలో బూర్గంపహాడ్ నియోజకవర్గం నుంచి ఒకసారి, ఇల్లందు నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు అమూల్యమైన సేవలందించారని సీఎం గుర్తుచేశారు.

# సినీనటుడు అలీకి నోటీసులు

### ఫామ్ హౌస్ లో అక్రమ నిర్మాణాల ఆరోపణలు

**వికారాబాద్, నవంబర్24:** సినీ నటుడు, కమెడియన్ అలీకి లీగల్ నోటీసులు పంపారు అధికారులు. వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలం ఎక్‌మామిడి గ్రామ పంచాయతీ అలీకి నోటీసులు ఇచ్చింది. పంచాయతీ అనుమతి లేకుం డా ఫామ్‌హౌస్‌లో నిర్మాణాలు చేపట్టారని నోటీసుల్లో పే ర్కొంది. ఎక్ మామిడి గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభా రాణి... ఈ మేరకు సినీనటుడు అలీకి నోటీసులు జారీ చేశారు. ఫామ్‌హౌస్‌లోని నిర్మాణాలను వెంటనే ఆపివేయా లని ఆదేశించారు. ఎక్‌మామిడి పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 345లోని ఫామ్‌హౌస్‌లో నూతన నిర్మాణాల కు సంబంధించి తగిన పత్రాలు సమర్పించి, అనుమతులు పొందాలంటూ గతంలోనే అలీకి నోటీసులు ఇచ్చారు. ఈ నోటీసులపై అలీ స్పందించకపోడంతో తాజాగా రెండోసా రి నోటీసులు జారీ చేశారు. ఫామ్ హౌస్ నిర్మాణాలకు సంబంధించిన పత్రాలు సమర్పించి అనుమతులు పొందా లని కోరారు. లేని పక్షంలో పంచాయతీరాజ్ చట్టం ప్రకా రం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫామ్ హౌస్ లో అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఈ నెల 5న మ్నెదటిసారి నోటీసు ఇవ్వగా అలీ నుంచి ఎటువంటి స్పందనా రాలేదు. దీంతో ఈనెల 22న మరోసారి నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఫామ్‌హౌస్‌లో పని చేస్తున్న వారికి నోటీసులు అందించామని పంచాయతీ సెక్రటరీ తెలిపారు. కొద్ది సంవత్సరాల క్రితం కమెడియన్ అలీ ఎక్ మామిడి గ్రామ పంచాయతీ పరిధిలో వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. ఆ భూమిని అలీ వ్యవసా యానికి వినియోగించేవారు. స్థానిక కూలీల సహాయంతో ఈ భూమిలో పంటలు, పండ్ల తోటలు వేశారు. అయితే తన ఫామ్ కు వెళ్లేటప్పుడు ఉండడానికి ఫామ్ హౌస్ నిర్మించుకోవాలని నిర్ణయించి నిర్మాణాలు చేపట్టారు. ఇప్పటికే ఫామ్‌హౌస్ నిర్మాణం పూర్తవ్వగా.. ఈ నిర్మాణాలు అక్రమంగా నిర్మించారని ఆరోపణలు వచ్చాయి. గ్రామ పంచాయతీ అధికారులకు సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఫామ్ హౌస్ లో నిర్మాణాలు చేపట్టారని స్థానికులు ఆరోపించారు. దీంతో గ్రామ పంచాయతీ అధికారులు తనిఖీలు చేపట్టారు. తమ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టినట్లు తేలడంతో అధికారులు అలీకి నోటీసులు జారీ చేశారు. దీనిపై అలీ నుంచి ఎలాంటి వివరణ వస్తుందో చూడాలి. ఇటీవల వరకు ఏపీ రాజకీయాల్లో యాక్టివ్ గా ఉన్న అలీ... వైసీపీ ఘోర పరాభవంతో రాజకీయాలకు గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే.

# నేనూ ఎన్సీసీ క్యాడెట్‌ను!

(మొదటిపేజీ తరువాయి)

### పిచ్చుకల సహకారం..

పిచ్చుకల గురించి మోడీ మాటల్లో.. మన చుట్టూ ఉన్న జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడంలో పిచ్చుకలు చాలా ముఖ్యమైన పాత్ర ను కలిగి ఉన్నాయి. నేడు నగరాల్లో పిచ్చుకల జీవనం చాలా కష్టంగా మారింది. పెరుగుతున్న పట్టణీకరణ వల్ల అవి మనకు దూరమవుతున్నాయి. పిచ్చుకలను చిత్రాలలో లేదా వీడియోలలో మాత్రమే చూసిన నేటి తరం పిల్లలు చాలా మంది ఉన్నారు. అలాంటి పిల్లల జీవితాల్లో ఈ సుందరమైన పక్షిని తిరిగి తీసుకు రావడానికి కొన్ని ప్రత్యేకమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### పిచ్చుకల సంఖ్యను పెంచేందుకు వినూత్న ప్రయత్నం..

పిచ్చుకల సంఖ్యను పెంచేందుకు చెన్నైకి చెందిన కూడుగల్ ట్రస్ట్ తమ ప్రచారంలో పాఠశాల విద్యార్థులను చేర్చుకుంది. ఇన్స్టిట్యూట్ నుంచి పలువురు పాఠశాలలకు వెళ్లి రోజువారీ జీవితంలో పిచ్చుక ఎంత ముఖ్యమైనదో పిల్లలకు చెబుతున్నారు. ఈ సంస్థ పిల్లలకు పిచ్చుక గూడు తయారు చేసేందుకు శిక్షణ ఇస్తుంది. దీని కోసం, ఇన్స్టిట్యూట్ ప్రజలు చిన్న చెక్క ఇంటిని తయారు చేయడం పిల్లలకు నేర్పించారు. ఇందులో పిచ్చుకలు బస చేసి తినేందుకు ఏర్పాట్లు చేశారని ప్రధాని తెలిపారు.

### తన గయానా పర్యటన గురించి ప్రస్తావన..

మన్ కీ బాత్‌లో తన గయానా పర్యటన గురించి కూడా ప్రస్తావిం చారు. భారత్‌కు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న గయానాలో కూడా 'మినీ ఇండియా' ఉందని మోడీ అన్నారు. సుమారు 180 సంవత్సరాల క్రితం, భారతదేశం నుంచి ప్రజలు వ్యవసాయ కూలీలుగా, ఇతర పనుల కోసం గయానాకు వెళ్లారని.. నేడు, గయానాలోని భారతీయ సంతతికి చెందిన ప్రజలు రాజకీయాలు, వ్యాపారం, విద్య, సంస్కృతి యొక్క ప్రతి రంగంలో నాయకత్వం వహిస్తున్నారన్నారు. గయానా ప్రెసిడెంట్, డాక్టర్ ఇర్ఫాన్ అలీ కూడా భారతీయ మూలానికి చెందినవాడే అని గర్వంగా తెలిపారు. గయానా మాదిరిగానే ప్రపంచంలోని డజన్ల కొద్దీ దేశాల్లో లక్షలాది మంది భారతీయులు ఉన్నారని మోడీ అన్నారు. 200-300 సంవత్సరాల క్రితం దశాబ్దాల నుంచి వారి పూర్వీకులు వారి స్వంత కథలను కలిగి ఉన్నారని గుర్తుచేశారు.

### చెన్నైలో పిల్లల కోసం ప్రత్యేక లైబ్రరీ:

చెన్నైలోని ఒక ఉదాహరణను మీతో పంచుకోవాలని మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ అన్నారు. "ఇక్కడ పిల్లల కోసం ఒక లైబ్రరీ సిద్ధం చేయబడింది. ఇది సృజనాత్మకత, అభ్యాసానికి కేంద్రంగా మారింది. బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లోని ప్రయోగ్ లైబ్రరీపై అనేక సమీప నగరాల్లో చర్చ మొదలైంది. ఈ లైబ్రరీ ఆలోచన టెక్నాలజీ

ప్రపంచంతో అనుబంధం ఉన్న శ్రీరామ్ గోపాలకృష్ణన్ జీ సహకారం. విదేశాల్లో పని చేస్తున్నప్పుడు.. ఆయన అత్యాధునిక సాంకేతికతతో కనెక్ట్ అయ్యారు. కానీ, పిల్లల్లో చదవడం, నేర్చుకునే అలవాటు పెంపొందించడం గురించి కూడా ఆలోచి స్తూనే ఉన్నారాయన. భారతదేశానికి తిరిగి వచ్చిన ఆయన ప్రకృతి అరి వాగం రచించారు. ఇందులో మూడు వేలకు పైగా పుస్తకాలు ఉన్నాయి. పిల్లలు చదవడానికి పోటీ పడుతున్నారు." అని తెలిపారు.

# ప్రజలను కాపాడుకునేందుకు మరో సంకల్ప దీక్ష అవసరం

(మొదటిపేజీ తరువాయి)

మళ్లీ వచ్చాయని ఆరోపణలు చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన పలువురు పార్టీ నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రమైన పరిస్థితి ఉండేదని విమర్శించారు. ఇప్పుడు కూడా ఆ పరిస్థితులే కనిపిస్తున్నాయని అన్నారు. ఆటోడ్రైవర్ల నుంచి భవన నిర్మాణ కార్మికుల వరకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారి నుంచి సంపన్న వర్గాల వరకు.. అన్ని వర్గాల ప్రజలు అణచివేత, భయాందోళనకు గురవుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకునేందుకు మరో సంకల్ప దీక్ష కూడా చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ ఢిల్లీ పార్టీ మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని, స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని జయశంకర్ సార్ చెప్పేవారని గుర్తు చేశారు. తెలంగాణలో నవంబర్ 29న తమ పార్టీ దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ దీక్షతో తెలంగాణ ఉద్యమం ములుపు తిరిగిందని అన్నారు. 60 ఏండ్ల తెలంగాణ ఉద్యమ చరిత్రపై కేసీఆర్ దీక్ష చెరగని ముద్ర వేసిందని చెప్పారు. తెలంగాణలోని మొత్తం 33 జిల్లాల్లో దీక్షా దివస్‌ను నిర్వహిస్తామని కేటీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి ఈనెల 26న అన్ని జిల్లా కేంద్రాల్లో సన్నాహక సమావేశాలు జరుగుతాయని

తెలిపారు. అన్ని జిల్లాలకు సీనియర్ నాయకులను ఇన్‌చార్జిలుగా నియమించామని చెప్పారు. కేసీఆర్ దీక్షలో నిమ్స్ హాస్పిటల్ పాత్ర కూడా ఘనమైనదని.. ఆ రోజు నిమ్స్ ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారిందని అన్నారు. అందుకే నవంబర్ 29న నిమ్స్ హాస్పిటల్‌లో అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ చేశామని చెప్పారు. డిసెంబర్ 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో దీక్షా దివస్ ముగిస్తామని తెలిపారు. తెలంగాణ తల్లికి ప్రణమిల్లుతూ ఉత్సవాలు నిర్వహిస్తామని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరూ పాల్గొంటారని కేటీఆర్ తెలిపారు.

# రైతు దంపతుల ఆత్మహత్యాయత్నం

- కొనుగోలు చేసిన ధాన్యం వెనక్కి పంపడంతో మనస్తాపం
- తరుగు తీయొద్దన్నందుకు రైస్‌మిల్లర్‌నిర్వాకం
- సూర్యాపేట జిల్లా అన్నారం ఐకేపీ కేంద్రం వద్ద ఉద్రిక్తత

**సూర్యాపేట, నవంబర్24:** క్వింటాల్ కు ఏడున్నర కిలోల తరుగు కోతకు రైతు అంగీకరించలేదన్న కారణంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని నాణ్యతగా లేదంటూ రైస్ మిల్లర్ తిప్పి పంపడాన్ని నిరసిస్తూ గిరిజన రైతు దంపతులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో చౌళ్లతండాకు చెందిన గిరిజన రైతు గుగులోతు కీమా 425 బస్తాల ధాన్యాన్ని విక్రయించాడు. కాంటా అయిన తర్వాత ధాన్యాన్ని మిల్లు యాజమాని పరిశీలించి నాణ్యత లేదని.. ఏడున్నర కిలోల తరుగుకు ఒప్పుకుంటేనే ధాన్యం దిగుమతి చేసుకుంటామని మిల్లు యాజమాని చెప్పాడు. ఒక కేజీ తరుగుకు మాత్రమే ఒప్పుకుంటానని రైతు చెప్పడంతో అంగీకరించని రైస్ మిల్లు యజమాని ధాన్యాన్ని తిప్పిపంపాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రైతు గుగులోతు కీమా దంపతులు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద లారీ వద్ద రైతు భీమా దంపతులు వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఒంటిపై పెట్రోలు పోసుకుంటున్న సమయంలో సెంటర్‌లోని తోటి రైతులు వారిని చూసి వారి చేతుల్లోని పెట్రోల్ డబ్బాను లాక్కున్నారు. ఒక క్వింటాకు ఏడున్నర కిలోల తరుగు కోత చేస్తానని మిల్లర్ అంటున్నాడని, అలాగైతే 425బస్తాలకు 13 క్వింటాళ్లు తరుగు పోతుందని తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతు దంపతులు వాపోయారు. కౌలు చేసి పంట పండిస్తే మిల్లర్లు తమను దోచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వారు స్థానిక తహసీల్దార్ దయానందంకు ఫిర్యాదు చేశారు. వెంటనే తహసీల్దార్ డీటీ కంట్లమయ్య, ఏఓ బాలకృష్ణ, ఏపీఎం రాంబాబు ఐకేపీ సెంటర్‌కు చేరుకున్నారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దఅష్టికి తీసుకెళ్లడంతో మిల్లు యాజమాన్యంతో మాట్లాడి నష్టపోకుండా తిరిగి మిల్లుకు దింపేందుకు పంపించారు. ఆ మిల్లుకు పంపిన ధాన్యానికి బస్తాకు కిలో చొప్పున కోత విధిస్తున్నట్లు చెబుతున్నారు.

# నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

### కేంద్ర మంత్రి అధ్యక్షతన అఖిలపక్షం సమావేశం

**హైదరాబాద్, నవంబర్ 24 :** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20వ తేదీ వరకు సమావేశాలు జరుగనున్నాయి. ఇందుకు సంబంధించి ఇటీవలే పార్లమెంట్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశాల్లోని సెషన్లలో ప్రవేశపెట్టబోయే బిల్లులు, ఇతర అంశాలపై సమావేశంలో చర్చించారు. భారతీయ వాయుయన్ విధేయక్ బిల్లు, విపత్తు నిర్వహణ(సవరణ) బిల్లు, రైల్వేస్(సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల(సవరణ) బాయిలర్స్ బిల్లు, పంజాబ్ కోర్టుల(సవరణ) బిల్లు, ఇండియన్ పోర్ట్స్ బిల్లు తదితర మొత్తం 16 బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతుల సమస్యలపై సమావేశాల్లో వాడీవేడి చర్చ జరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులు నోటీసులు

### అనుమతిలేకుండా ధర్నా చేశారని..

**హుజూరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. దళిత బంధు రెండవ విడత డబ్బులు విడుదల చేయాలంటూ ఈ నెల 9వ తేదీన హుజూరాబాద్ లో కౌశిక్ రెడ్డి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అయితే ధర్నా, రాస్తారోకోకు ఎలాంటి అనుమతులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీసుకోకపోవడంతో నోటీసులు జారీ చేశారు. సెక్షన్ 35(3) బీఎన్ఎస్ యాక్టు ప్రకారం కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేసి పోలీసులు ఇచ్చారు. కౌశిక్ రెడ్డిపై పోలీసు కేసు నమోదు కావడంతో పాటు నోటీసులు కూడా జారీ చేయడంతో ఆయనను అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది. అయితే ఇది రాజకీయ కక్ష వేధింపుల కేసులేనంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు.

# నేడు ఢిల్లీకి సీఎం

**హైదరాబాద్, నవంబర్24 :** సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ బాట పట్టనున్నారు. సోమవారం దేశ రాజధానికి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలపై చర్చించే అవకాశం ఉంది. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని ఏఐసీసీ పెద్దలను రేవంత్ రెడ్డి కోరనున్నట్లు సమాచారం. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు సభకు హాజరుకావాలని రాహుల్ గాంధీని కోరనున్నట్లు తెలుస్తోంది. అలాగే కార్పొరేషన్ పదవులు, మంత్రివర్గ విస్తరణపై కూడా కాంగ్రెస్ పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చించనున్నట్లు సమాచారం. మహారాష్ట్ర ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి పాలన ఏ మాత్రం ఇంపాక్ట్ చేయలేకపోయింది. ముఖ్యంగా ఆయన ప్రచారం చేసిన స్థానాల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించలేకపోయింది. దీంతో మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమికి రేవంత్ రెడ్డినే కారణమని అధిష్ఠానం సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది.

# లగచర్ల ఘటనలో కీలక పరిణామం

- దాడి ఘటన నిందితులతో ఎన్‌హెచ్‌ఆర్సీ భేటీ
- సంగారెడ్డి జైలుకు జైల్లో రైతులను కలిసిన సభ్యులు
- ఘటనపై పూర్తిగా ఆరా తీసిన బృందం

**సంగారెడ్డి, నవంబర్24:** వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలువురు రైతుల్ని అరెస్ట్ చేయగా.. ప్రస్తుతం వారు సంగారెడ్డి జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. వీరిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఎన్‌హెచ్‌ఆర్సీ బృందం ఆదివారం కలిసింది. 8 మంది సభ్యులతో కూడిన బృందం జైలుకు చేరుకొని రైతులతో మాట్లాడారు. ఈ కేసులో ఏ2 నిందితుడు సురేష్ సహా 19 మంది నిందితులు సంగారెడ్డి జిల్లా జైలులో ఉండగా.. వారిని కలిశారు. శనివారం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న 8 మంది సభ్యులతో కూడిన ఎన్‌హెచ్‌ఆర్సీ బృందం.. ఆదివారం ఉదయం నేరుగా సంగారెడ్డి జైలుకు వెళ్లింది. అక్కడ ఖైదీలుగా ఉన్న రైతులను కలిసి.. లగచర్ల ఘటనలో ఏం జరిగిందో వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా, లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటును అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 11న భూసేకరణ ప్రజాభిప్రాయ సేకరణ కోసం వికారాబాద్ కలెక్టర్ సహా.. ఇతర అధికారులు గ్రామానికి చేరుకోగా వారిపై రైతులు దాడికి పాల్పడ్డారు. కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. కలెక్టర్ సహా.. ఇతర అధికారుల వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఘటనపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేయగా.. వీడియోలో ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించారు. మరుసటి రోజు రాత్రి తండాల్లోకి వెళ్లిన పోలీసులు రైతులను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం19 మంది రైతులను కోర్టులో హాజరు పరచగా.. వారికి రిమాండ్ విధించారు. ప్రస్తుతం సంగారెడ్డి జైలులో రైతులు రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే రైతుల అరెస్టుల సమయంలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని పలువురు ఎన్‌హెచ్‌ఆర్సీకి ఆశ్రయించారు. కుట్రపూరితంగా అమాయకులను అరెస్టు చేశారని ఫిర్యాదు చేశారు. గిరిజనులు, ఆడవారి పట్ల పోలీసులు అసభ్యంగా ప్రవర్తించారని.. అర్ధరాత్రి ఇండ్లలోకి చొరబడి తమ వారిని అరెస్టు చేశారని పలువురు బాధితులు వాపోయారు. దీంతో 8 మంది సభ్యులతో జాతీయ మానవ హక్కుల సంఘం ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఘటనపై పూర్తి విచారణ చేసి.. బాధితులకు న్యాయం చేసేందుకు ఎన్‌హెచ్‌ఆర్సీ రంగంలోకి దిగింది. కాగా, కుట్రపూరితంగా లగచర్లలో అధికారులపై దాడులకు పాల్పడ్డారని సీఎం రేవంత్ విమర్శించారు. ఈ ఘటనలో ప్రతిపక్షాల కుట్ర ఉందని అన్నారు. లగచర్లలో ఫార్మా కంపెనీలు పట్టడం లేదని.. అక్కడ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అయితే ఈ కేసులో ఏ1 నిందితుడిగా పేర్కొంటూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## సీఎం అబద్ధాలు చెపుతున్నారు!

- లగచర్ల ఘటనలో సీఎం బుకాయిస్తున్నారు
- ఇండస్ట్రియల్‌కారిడార్‌అని మాట మార్చారు
- రైతులను ఒప్పించి, భూసేకరణ చేయాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్, నవంబర్ 24 :** మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారని తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ఇస్తున్న గ్యారెంటీల మోసాన్ని మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని తెలిపారు. మహారాష్ట్రలో ఓటమి తర్వాతనైనా కాంగ్రెస్ పార్టీ మోసాలు మానుకోవాలని అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. లగచర్ల ఘటనలో సీఎం రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నారని హరీశ్ రావు చెప్పారు. లగచర్లలో ప్రజలు తిరగబడితే ఇండస్ట్రియల్ కారిడార్ అని మాటమార్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి లగచర్లకు వెళ్లి ప్రజలను ఒప్పించి భూసేకరణ చేయాలని ఆయన సవాలు విసిరారు. లగచర్లలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తామని అసత్యాలు చెబుతున్నారని హరీశ్ రావు అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని హరీశ్ రావు విమర్శించారు. లగచర్లకు నేతలు ఎవరూ వెళ్లకుండా అడ్డుకుంటున్నారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం 1800 మందికి దళిత బంధు నిధులను మంజూరు చేసిందని అన్నారు. ఆ మంజూరు చేసిన నిధులను కూడా వాడుకోకుండా కాంగ్రెస్ సర్కారు నిలిపివేసిందని తెలిపారు.

## తూకంలో తరుగు తీస్తే చర్యలు

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్, నవంబర్ 24 :** పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే రైతులను తూకంలో తరుగులు తీస్తే చర్యలు తప్పవని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఆదివారం పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని సాతాపూర్, చంద్రకల్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మంత్రి జూపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన వరి ధాన్యంకు ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్‌కు రూ,2340,సన్నాలకు బోనస్ రూ,500లు చెల్లిస్తుందన్నారు. రైతులు పండించిన పంటను గ్రామాల్లో దళారీలకు అమ్మి మోసపోవద్దని మంత్రి జూపల్లి సూచించారు. ఈ నెల 27,28,29 తేదీల్లో కొల్లాపూర్ పట్టణంలో జరుగనున్న ఆర్ఐడీ,కళాశాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని పట్టణం సుందరీకరణ కోసం హైద్రాబాద్ నుంచి తెప్పించిన ఎంతో ఖరీదైన వివిధ రకాల పూల మొక్కలను నాటుటకు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో సిద్ధంగా ఉంచిన పూల మొక్కలను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం ఉదయం పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం నుంచి మేయిన్ రోడ్డు డివైడర్ పొడవునా కాలినడకన ఎన్టీఆర్ చౌరస్తా వరకు మంత్రి జూపల్లి నడిచారు. గతంలో నాటిన అందహీనంగా ఉన్న మొక్కలను తొలగించాలని మున్సిపల్ అధికారులకు మంత్రి సూచించారు. దీంతో కూలీలతో పాత మొక్కలను తొలగింపు పనులు జరుగుతున్నాయి.

## విశ్వశాంతి కోసం మోదీ ప్రయత్నం

- అభివృద్ధిని కొన్ని శక్తులు సంహించడంలేదు
- అరాచకాలు సృష్టించేందుకు చూస్తున్నారు
- విశ్వగురువు కోసం అందరూ కలిసి పని చేయాలి
- లోక్‌మంథన్ ముగింపు వేడుకల్లో కిషన్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్24:** హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ శిల్పకళా వేదికలో ఆదివారం లోక్‌మంథన్-2024 కార్యక్రమం ముగింపు వేడుకలు నిర్వహించారు. నాలుగు రోజుల పాటు జరిగిన లోక్ మంథన్‌లో వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, గజేంద్ర సింగ్ షేకావత్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. దేశంలో ఆధ్యాత్మికత పెరుగుతుండడం, అభివృ ద్ధి జరుగుతుండడంతో కొన్ని శక్తులు సహిం చలేక పోతున్నాయని అన్నారు. అరాచకాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని వెల్లడిం చారు. దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్న సమయంలో అంతర్జాతీయ వేదికలపై విశ్వ శాంతి కోసం మోడీ ప్రయత్నిస్తున్నారని తెలిపా రు. దేశాన్ని విశ్వగురువుగా చేయడం కోసం అందరం కలిసి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.

### భిన్నత్వంలో కూడా ఏకత్వం ఉంది : మోహన్ భాగవత్

ఏకత అనేది శాశ్వతం.. భిన్నత్వం లో కూడా ఏకత్వం ఉందని ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ అన్నారు. వాళ్ల గ్రౌండ్ లోకి వెళ్లి ఆడడం కాదు.. మన గ్రౌండ్ లోకి ప్రపంచాన్ని తీసుకురావాలన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పై నైతికత పై చర్చ జరుగుతుందని, మనిషి బుద్ధి, హృదయంపై దాన్ని ఉపయోగించుకునే విధానం ఉంటుందన్నారు. మంచి బుద్ధి, హృదయాన్ని ఇచ్చేది భారతీయ సంస్కృతి అని, మనం ఎవరికి శత్రువులం కాదు.. ఎవరు మనకు శత్రువులు కారన్నారు. సంతోషాన్ని బయట వెతుక్కుంటూ ఉన్నారని, మన పూర్వీకులు సంతోషం మనలో ఉందని వందల సంవత్సరాల క్రితమే చెప్పారు! అని ఆయన అన్నారు. రుషుల ఆలోచనలో ఇది సనాతన దేశం, మన పూర్వీకుల దగ్గర సంస్కారం ఉండేది, కాబట్టి వ్యవహారం ఉండేది! అని ఆయన వ్యాఖ్యానించారు.

## నా కోరిక తీర్చు

- నీ భర్తతో గొడవ పరిష్కరిస్తా..
- మహిళకు హయత్‌నగర్ ఎస్సై వేధింపులు

**హయత్‌నగర్, నవంబర్ 24 :** భర్త వేధింపులు భరించలేక ఫిర్యాదు చేసేందుకు పోలీసుల దగ్గరకు వెళ్తే ఓ ఎస్సై దుర్మార్గంగా ప్రవర్తించాడు. భర్తతో ఉన్న విభేదాలను పరిష్కరించాలంటే.. తన కోరిక తీర్చాలని బలవంతపెట్టాడు. ఎవరూ లేనప్పుడు చెబితే ఇంటికి వస్తానంటూ నిత్యం వాట్సాప్‌లో కాల్ చేసి ఆమెకు వేధింపులకు గురిచేశాడు. హైదరాబాద్‌లోని హయత్ నగర్ పీఎస్ పరిధిలో జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ.. తన భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసేందుకు 40 రోజుల క్రితం హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. అయితే సదరు మహిళపై కన్నేసిన ఎస్సై సైదులు ఆమె ఫోన్ నంబర్ తీసుకున్నాడు. అప్పట్నుంచి ఆమెను కాల్ చేసి వేధించడం మొదలుపెట్టారు. నీ భర్తతో ఉన్న సమస్యను పరిష్కరిస్తా.. నా కోరిక తీర్చాలంటూ బలవంతపెట్టాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో చెప్ప వస్తానంటూ వాట్సాప్ కాల్ చేస్తూ వేధింపులకు గురిచేశాడు. ఎస్సై వేధింపులపై సీపీకి ఆమె ఫిర్యాదు చేసింది. దీంతో ఆ మహిళను ఎస్సై పోలీస్ స్టేషన్ పిలిపించి బెదిరింపులకు దిగాడు.

## ఢిల్లి బాటలో హైదరాబాద్..

### పడిపోయిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ !

**హైదరాబాద్ :** నగరంలో పరిస్థితి చేయి దాటిపోతోందని వాతావరణ పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఢిల్లి మెట్రో నగరంలో అమలు చేస్తోన్న సరి, బేసి సంఖ్యల విధానాలను ఇక్కడ పాటించక తప్పదన్న వ్యాఖ్యలు బలంగా వినిపిస్తున్నాయి. పెరిగిపోయిన కాలుష్యంతో ఢిల్లిలో ఇప్పటికే పాఠశాలలకు సెలవులు ప్రకటించగా కొన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను, సాఫ్ట్‌వేర్ ప్రతినిధులను ఇంటి నుంచి పని చేయాలని ఢిల్లి సర్కార్ ఆదేశించిన సంగతి తెలిసిందే. కాగా హైదారాబాద్ నగరంలో ఆదివారం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఒక్కసారిగా పడిపోయిందని నిపుణులు చెబుతున్నారు. కూకట్‌పల్లి, మూసాపేట్, బాలానగర్, నాంపల్లి, మెహదీపట్నంలో గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరిందని నివేదికలు పేర్కొన్నాయి.ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 300 దాటిందని, ఇది ప్రమాదకర సూచనను తెలియజేస్తోందని ఈ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తీవ్ర చలితో చిన్నారులు, వయోవృద్ధులు గడగడలాడుతుండగా తాజాగా కాలుష్యం పెరిగిపోవడంతో హైదారాబాద్‌లో నెలకొన్న వాతావరణం తీవ్ర ఇబ్బందులకు గురి చేసే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

## బకాయిలు పెట్టేసి.. ఇప్పుడు నీతులు చెబుతావా జగన్?

### మంత్రి నారా లోకేశ్ కౌంటర్

**అమరావతి :** చిన్న పిల్లల చిక్కీల్లో కూడా డబ్బులు మింగేసిన వైకాపా అధినేత జగన్ రెడ్డి సుద్ధపూసలా కబుర్లు చెప్పడం వింతగా ఉందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. అమరావతి: చిన్న పిల్లల చిక్కీల్లో కూడా డబ్బులు మింగేసిన వైకాపా అధినేత జగన్ రెడ్డి సుద్ధపూసలా కబుర్లు చెప్పడం వింతగా ఉందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందన్న జగన్ విమర్శలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.6,500 కోట్ల బోధనా ఫీజులబకాయిలను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తీర్చిన విషయాన్ని ప్రస్తావించారు. విద్యా దీవెన, వసతి దీవెన పేరుతో రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టడంతో సర్టిఫికెట్లు రాక లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే ఆ సమస్యను పరిష్కరించామన్నారు. గత ప్రభుత్వం చేతగానితనంతో ప్రభుత్వ పాఠశాలల నుంచి నాలుగు లక్షల మంది విద్యార్థులు వెళ్లిపోవడం వాస్తవం కాదా? అని నిలదీశారు. 'నాడు-నేడు' అంటూ పీక్ పబ్లిసిటీ చేసుకున్న జగన్ అండ్ కో పాఠశాలల్లో బల్లలు, తాగునీరు, టాయిలెట్లు వంటి కనీస సౌకర్యాలూ కల్పించలేదని ధ్వజమెత్తారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని లోకేశ్ తెలిపారు.విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సంస్కరణలతో మన విద్యా వ్యవస్థను దేశంలోనే నంబర్ వన్‌గా నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్టీసీ బస్సులో ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**రేణిగుంట:** ఆర్టీసీ బస్సులో ఉరేసుకుని ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన తిరుపతి జిల్లాలో చోటుచేసుకుంది. బస్సు ఏర్పేడు సమీపంలోకి వచ్చినప్పుడు ఈ ఘటన జరిగినట్లు సమాచారం. రేణిగుంట వద్ద కండక్టర్ దీన్ని గుర్తించారు. బస్సులో చివరి సీటు వద్ద ఉన్న హ్యాంగర్‌కు ఉరేసుకుని చనిపోయినట్లు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో బస్సులో ముగ్గురు ప్రయాణికులు ఉన్నారు. రేణిగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతిచెందిన యువకుడి వివరాలు తెలియాల్సి ఉంది.

## డిసెంబర్‌లో పెళ్లి ముహూర్తాలు

వివాహ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో ఓ మధురానుభూతి. అందుకే అందరూ మెచ్చుకునేలా, పదికాలాలు గుర్తుండి పోయేలా వైభవంగా జరుపుకోవాలని భావిస్తారు. అందుకు తగ్గట్లే ఏర్పాట్లు చేసుకుంటారు. బంధువులందరి సమక్షంలో ఆనందంగా పెళ్లి కార్యక్రమం జరుపుకుంటారు. దీంతో ఫంక్షన్ హాళ్లు, పురోహితులకు, మంగళ వాయిద్యాలు, ఫుడ్ క్యాటరింగ్, డెకరేషన్, ఫొటోగ్రాఫర్లకు, షామియానా , పూలదండలు, తదితర వ్యాపారులకు ఈ కొన్ని రోజులు చేతి నిండా పని దొరకనుంది. నవంబర్‌లో పెళ్లి సందడి నెలకొంది. మళ్లీ ముహూర్తాల సందడి మొదలైంది. ఈ క్రమంలో వచ్చే నెల డిసెంబర్‌లో కూడా పెళ్లిళ్లకు శుభ ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు తెలిపారు. దీంతో పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా పెళ్లి బజాలు మోగనున్నాయి. పెళ్లిళ్లు, గృహప్రవేశాలు తదితర శుభకార్యాలతో ఊరువాడ కళకళలాడనున్నాయి. డిసెంబర్(మార్గశిర)లో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఈ నెలలో బలమైన ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు, సిద్ధాంతులు చెబుతున్నారు. డిసెంబర్ 4, 5, 6, 7, 10, 11, 14, 20, 22, 24, 25 తేదీల్లో శుభ ముహూర్తాలు ఉన్నాయని తెలిపారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో వివాహాలు జరుగుతాయి. ఇక జనవరిలో మంచి ముహూర్తాలు లేవు. జనవరి 31 నుంచి మార్చి 4 వరకు మాఘమాసంలో శుభకార్యాలకు ముహూర్తాలు ఉన్నాయి.

## పంట పొలాల్లోకి దూసుకెళ్లిన సూపర్ లగ్జరీ బస్సు

**తోట్లవల్లూరు:** కృష్ణా జిల్లా తోట్ల వల్లూరులో ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. కృష్ణా నది ఎడమ కరకట్టపై నుంచి సూపర్ లగ్జరీ బస్సు అదుపు తప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటన ఐలూరు గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అవనిగడ్డ నుంచి విజయవాడ వెళ్తున్న సూపర్ లగ్జరీ బస్సు ఐలూరు గ్రామ సమీపంలో రోడ్డుపై గుంతలు ఉండటంతో అదుపు తప్పింది. ఈ క్రమంలో కరకట్ట మీద నుంచి పెద్ద చెట్టును ఢీకొట్టి.. పంట పొలాల్లోకి దూసుకెళ్లి ఆగింది. ప్రమాద సమయంలో బస్సులో 37మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ఘటనతో వారంతా భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో అక్కడ పొలాల్లో పనిచేస్తున్న రైతులు, కూలీలు హుటాహుటిన బస్సు వద్దకు పరుగెత్తుకొని వచ్చారు. ప్రయాణికులకు స్వల్ప గాయాలు మినహా ఎవరికీ అపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం పాక్షికంగా ధ్వంసమైంది. సమాచారం తెలుసుకున్న ఎస్సై అర్జునరాజు తమ సిబ్బందితో ఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. ప్రమాదం ఎలా జరిగిందో విచారించారు. ప్రయాణికులను మరో బస్సులో ఎక్కించి విజయవాడకు పంపించారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

- సిఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించిన కూనంనేని

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి: జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేటుగా, ప్రభుత్వానికి, ప్రజలకు వారిదిగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న జర్నలిస్టులకు నిలువనీడలేని పరిస్థితులు నెలకొన్నాయని వీరుకు గూడు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాధ్యమైనంత త్వరలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరానని తన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు.

## సీఎం సహాయ నిధి పేదలకు కొండంత భరోసా : జిల్లెల చిన్నారెడ్డి

**వారధి న్యూస్, పెబ్బేరు:** పట్టణ కేంద్రంలో ఉమ్మడి మండలాలకు సంబంధించిన 27 మంది వివిధ శాస్త్ర చికిత్సలు చేసుకున్న బాధితులకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అందజేశారు. పెబ్బేరు పట్టణ మండలం సంబంధించిన 3,22,500 లక్షల రూపాయలను, శ్రీరంగాపూర్ మండలం సంబంధించి 3,43,400 రూపాయల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. సంధర్భంగా అయన మాట్లడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, బడుగు వర్గాల ప్రజలకు కొంత భరోసా ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, రామాపురం సహాదేవుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుల ఎల్లాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**వారిధి న్యూస్ బిఆత్మకూరు :** ఆత్మకూరు మండల పరిధిలోని కత్తెపల్లి, తుంపల్లి గ్రామాలలో ఆదివారం రేచింతల పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు దళారులతో మోసపోకుండా రైతులు వరి కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. పబ్లి గ్రేడ్ రకం వడ్లకు 2,320 రూపాయలు చెల్లించడం జరుగుతుందని ,తేమశాతం సన్న రకం14 శాతం ఉండాలని దొడ్డువడ్లకు 17 శాతం ఉండాలని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా రైతులు పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ ,ఆధార్ కార్డు జిరాక్స్ ,వ్యవసాయ విస్తరణ అధికారి ధృవీకరణ జిరాక్స్ పత్రాలు, అందజేయాలని ఆయన తెలిపారు. సన్న రకం ఓడ్లకు 500 రూపాయలు అదనంగా ఇవ్వబడునని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి రవికుమార్ డైరెక్టర్లు నరసింహ రాములు, దేవేంద్రం, గ్రామస్తులు మహిపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ,దోమ శ్రీనివాస్ రెడ్డి, కే విష్ణువర్ధన్ రెడ్డి ,కురువ మాసన్న ,కొండన్న ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో కరెంటోళ్ల ఓవర్ యాక్షన్

- ఎన్నికల కోడ్ సమయంలో జీరో బిల్లుల వసూళ్లపై దౌర్జన్యం
- బడా నాయకులు, ప్రజా ప్రతినిధుల వైపు కన్నెత్తి చూడని ఆఫీసర్లు
- నిరుపేద, మధ్యతరగతి ప్రజలపై కరెంటోళ్ల ప్రతాపం
- బిల్లులు కట్టకుంటే కరెంట్ కట్ చేస్తూ ఓవర్ యాక్షన్
- 200 యూనిట్ల లోపు ఉన్నా బిల్లులు కట్టాల్సిందేనంటూ ఆర్డర్లు

**వారధి న్యూస్ , వనపర్తి :** వనపర్తి జిల్లా కేంద్రంలో కరెంట్ ఆఫీసర్లు సాధారణ, మధ్యతరగతి నిరుపేద కుటుంబాలపై జులుం ప్రదర్శిస్తున్నారు. 200 యూనిట్ల లోపు కరెంట్ వాడినా ఎలక్షన్ కోడ్ రావడంతో తప్పకుండా బిల్లులు చెల్లించాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సాయినగర్ కాలనీ లో జూనియర్ లైన్ మెన్ తో పాటు ఇతర సిబ్బంది బకాయిల జాబితా పట్టుకొని హల్ చల్ చేశారు. వెంటనే ఎన్నికల కోడ్ సమయంలోని బిల్లులు చెల్లించాలని లేకపోతే ఇంటికి కరెంట్ కట్ చేస్తామంటూ బెదిరింపులకు దిగారు. కొంతమంది వినియోగదారులు సమయం ఇవ్వాలని కోరుతున్నా విద్యుత్ శాఖ అధికారులు మాత్రం దురుసుగా ప్రవర్తిస్తూ సాధారణ మధ్య తరగతి ప్రజలపై తమ ప్రతాపం చూపుతున్నారు. ఎంతో మంది బడాబాబులు, ప్రజాప్రతినిధులు, పలుకుబడి ఉన్న వారి బకాయిలు ఉన్నా పట్టించుకోని కరెంటోళ్లు నిరుపేద ప్రజలు, అద్దె ఇళ్లల్లో ఉన్న వారిపై మాత్రం జులుం ప్రదర్శిస్తూ ముక్కుపిండి కరెంట్ బిల్లులు వసూలు చేయడంపై పట్టణ ప్రజలు విస్తుపోతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఇంత దురుసుగా ప్రవర్తిస్తున్నా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని ఇతర ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు.

### ఎన్నికల కోడ్ తో ఆగిన జీరో బిల్లులు...

కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత జీరో బిల్లు పథకం అమలు చేస్తున్నప్పుడే ఎంపీ ఎన్నికల కోసం ఎన్నికల కోడ్ రావడంతో వనపర్తి జిల్లాలో జీరో బిల్లుల ప్రక్రియ నిలిచిపోయింది. అప్పటికే వనపర్తి జిల్లా కేంద్రంలో కొంత మంది జీరో బిల్లులు ఇచ్చినా ఆ తర్వాత మరికొంత మందికి బిల్లులు ఇవ్వకుండా నిలిపివేశారు. అనేక మంది ప్రజలకు తమ ఇంటి కరెంట్ వాడకం 200 యూనిట్ల లోపు ఉన్నా ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారులు జీరో బిల్లు ఇవ్వకుండా సాధారణ బిల్లులు ఇవ్వడంతో వారికి ప్రతి నెల బిల్లులు బకాయిలు ఉన్నట్లు చూపిస్తోంది. వాస్తవానికి ఇందులో ప్రజల తప్పు ఏమీ లేకపోయినా ఎన్నికల కోడ్ ను సాకు గా చూయిస్తూ జీరో బిల్లులు కొందరికి ఇచ్చి మరికొందరికి ఇవ్వకపోవడం ప్రస్తుత గొడవలకు కారణం అవుతోంది. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం 200 యూనిట్ల లోపు ఉన్నా మాకు బకాయి ఉన్న ప్రతి ఒక్కరు బిల్లులు కట్టాల్సిందేనని సామాన్య ప్రజలపై విరుచుకుపడుతున్నారు. అది కూడా బకాయిలు ఉన్న బడాబాబులు, ప్రజాప్రతినిధులు, చోటా మోటా లీడర్లు, విద్యుత్ శాఖ అధికారులను వదిలేసి కేవలం నిరుపేద, మధ్య తరగతి ప్రజలు, అద్దె ఇళ్లల్లో నివసిస్తున్న వారిపై వారి ప్రతాపం చూపుతూ బిల్లులు వసూలు చేస్తున్నారు.

### ఇష్టారాజ్యంగా బిల్లులు...

వనపర్తి జిల్లాలో విద్యుత్ శాఖ అధికారులు ప్రతి నెల సరియైన సమయంలో బిల్లులు బిల్లింగ్ చేయకుండా తమకు ఇష్టం వచ్చినట్లు జారీ చేస్తున్నారు. నెలలో 30 లేదా 31 రోజులు ఉన్నా 35 రోజుల తర్వాత తీరికగా బిల్లులు జారీ చేస్తున్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యాన్ని అడిగే వారు లేకపోవడంతో వారు ఆడిందే ఆట, పాడిందే పాట గా వ్యవహరిస్తున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోనే అనేక మంది బడాబాబుల ఇళ్లు, దుకాణాలు, వ్యాపార సముదాయాలు, ప్రజాప్రతినిధుల భవనాలు ఇలా అనేక మంది పేరిట విద్యుత్ బకాయిలు ఉన్నా వాటివైపు కన్నెత్తి చూడడం లేదు. విద్యుత్ శాఖ లో పనిచేసే అధికారులు, సిబ్బంది ఇళ్లల్లో భారీగా విద్యుత్ వాడకం ఉన్నా వారికి కూడా జీరో బిల్లులు వస్తున్నాయంటే ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఎలాంటి రూల్స్ ఉన్నా బడాబాబులకు, ప్రజాప్రతినిధులకు, పలుకుబడి ఉన్న వారికి వర్తించకుండా కేవలం మధ్య తరగతి, నిరుపేద ప్రజలు, చిన్న చిన్న వ్యాపారులపై వర్తింప చేస్తూ వారి ఇళ్లల్లో , దుకాణాల్లో కరెంట్ ను కట్ చేస్తూ తమ ప్రతాపాన్ని చూయిస్తున్నారు. ఈ విషయమై వనపర్తి విద్యుత్ శాఖ ఏఈ ని వివరణ కోరేందుకు ప్రయత్నించినా స్పందించలేదు.



TGSPDCL
Gruha Jyothi
'0' Bill

Dt: 08/11/2024 Time: 10:10
Bill No: 1148 MRID: 70822
ERO: WANAPARTY(033)
Sec: WANAPARTHY

SC No. 0101 26043
USC No. 111640989
Name: J CHANDRAIAH
Addr: J BAKKANNA SY NO:119U IEEZA NAGAR COLONY

Cat 1B(1) Domestic Ph: 1
Contracted Load 1.00 KW
Meter No. 02298361(IR) MF: 1.0

| | Date | Sts | KWH |
|---|---|---|---|
| Present | 08/11/24 | 01 | 5432 |
| Previous | 04/10/24 | 01 | 5261 |
| Units: 171 | | | Days: 35 |
| Average Month Units: | | | 152 |
| Recorded MD: | | | 2.0 |
| Energy Charges | | | 662.60 |
| Fixed Charges | | | 20.00 |
| Customer Charges | | | 90.00 |
| Electricity Duty | | | 10.26 |
| Interest on ED | | | 0.41 |
| Surcharge | | | 25.00 |
| ACD Surcharge | | | 0.00 |
| FSA/FCA Charges | | | 0.00 |
| Interest on SD | | | -0.00 |
| Adjustment | | | 0.00 |
| Loss/Gain | | | -0.27 |
| Bill Amount | | | 908.00 |
| Gruha Jyothi Subsidy | | | -808.00 |
| Net Bill Amount : | | | 0.00 |
| Arrears: | | | |
| Arrears as on 31-03-2024: | | | 0.00 |
| Arrears after 01-04-2024: | | | 1883.00 |
| ACD Due | | | 0.00 |
| Total Due | | | 1883.00 |
| MATS Amount | | | 0.00 |
| Last Paid Date | | | 15-02-2024 |
| AE Mobile No | | | 9440813497 |
| AAO Mobile No | | | 9440814011 |

TOLL FREE: 1912
tgsouthernpower.org

## హలో మాల.. చలో హైదరాబాద్

- మాలల సింహగర్జన సభ విజయవంతం చేద్దాం
- వర్గీకరణపై ప్రధాని మోడీ చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ బిల్లుపెట్టు
- పసుల రాంమూర్తి మాలమహానాడు జాతీయ అధ్యక్షులు

**వారధి న్యూస్, గోదావరిఖని :** గోదావరిఖని పట్టణంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు దేవి లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో హలో మాల... చలో హైదరాబాద్.. కరపత్రాలు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి,రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్త మాల పుల్లయ్య, నేషనల్ సెక్రెటరీ కాసర్ల యాదగిరి, బొజ్జ శరత్ రావు, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు అరె దేవ కర్ణ, రాష్ట్ర మహిళ కార్యదర్శి గంట భబిత, నారరల్ల పురుషోత్తం,కత్తెర మల్ల రమేష్, కుమార్, చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరణ జరిగింది. డిసెంబర్ ఒకటవ తేదీన మాలలందరూ పెద్ద సంఖ్యలో వచ్చి మాల సింహ గర్జన విజయవంతం చేయాల్సిందిగా కోరారు. దొంగ దారిలో సుప్రీం కోర్టు ద్వారా తీర్పు ఇప్పించడం బావ్యం కాదు అని డా పసుల రాంమూర్తి అన్నారు. దమ్ముంటే ప్రధాని మోడీ పార్లమెంట్ లో వర్గీకరణ పై బిల్లు పెట్టాలని డిమాండు చేశారు. పార్లమెంట్ ఆమోదం పొందని బిల్లు సుప్రీం కోర్టు జడ్జి లకు ఆశలు చూపి, రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు అని మండి పడ్డారు. మంద కృష్ణ మాదిగ 30 శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమించాలని, లేకుంటే బహుజన ప్రజలు దాడి చేస్తే గుజరాత్ వెళ్లి బతకాలి అని అన్నారు.



## సర్వే డేటా ఎంట్రీ ప్రారంభం

**వారధి న్యూస్ బిఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం నందు ఆదివారం మండలంలో పూజ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నమోదు వివరాలను ఆన్లైన్లో నమోదు ప్రక్రియ ఆదివారం ప్రారంభించినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీరామ్ రెడ్డి తెలిపారు. మండలంలో 14 గ్రామాలలో దాదాపు 98 శాతం సర్వే పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్టాటిస్టికల్ ఆఫీసర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# అన్ని మీడియా కమిటీలో అవకాశం ఇవ్వాలి

- టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** తెలంగాణ రాష్ట్రంలో మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మీడియా పాలసీ కి సంబందించిన సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశంలో భవిష్యత్తు పాలసీ తయారు చేస్తారు. ఈ పాలసీ తయారులోనే రాజ్యాంగం ప్రకారంగా ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ లు, పత్రిక,ఛానల్ ఓనర్ల కు సంబందించిన అంశాలు చేర్చాలని కోరాలి. అమలు చేసుకోవాలి. మీడియాలో కులం వివక్ష ఎంతగా ఉంటుందో సీనియర్ జర్నలిస్టు అందరు అనుభవించిన వారే. ఇప్పుడు చాలా మంది ప్రధాన పత్రికలు, ఛానెల్ లో వివక్ష కు గురై, అవకాసాలు లేక, చిన్న పత్రికలు ఛానెళ్ళు పెట్టుకుని నడుపుతున్నారు. అయితే తెలంగాణ మీడియా అకాడమీ జీవో. 239 లో కానీ, అంతకు ముందు కూడా ఎస్సీ, ఎస్టీ ల ప్రస్తావన లేదు. గత మీడియా అకాడమీ చైర్మన్ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ లకు శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ప్రత్యేకంగా కేటాయిస్తారు. కానీ రాష్ట్ర సమాచార శాఖ ఇచ్చే కోట్ల రూపాయలు ప్రకటన లో (అడ్వర్టిస్మెంట్ ) ఎస్సీ, ఎస్టీల బడ్జెట్ లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలు ఇతర కులాల వారితో పత్రికలు నడిపే ఆర్థిక స్తోమత ఉందా? అందరితో జతకడితే మేజర్టిగా చిన్న పేపర్లు, చిన్న ఛానల్ లు, కేబుల్ ఛానల్, యూట్యూబ్ ఛానల్ లు నడుపుకునే పరిస్థితి. ఇక జర్నలిస్ట్ ల. విషయం లో మన రాష్ట్రం లో 3 జర్నలిస్ట్ సంఘాలను ప్రభుత్వం గుర్తించింది. 3 సంఘాల్లో ప్రధాన బాద్యులు ఎస్సీ, ఎస్టీ లు లేరు. కాబట్టి వారికి ఎస్సీ, ఎస్టీ లు ఎదురుకుంటున్న సమస్యలు అర్థం కావు అన్నారు . ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ వరకు 5 గురు మీడియా అకాడమీ చైర్మన్ లు ఉండగా, 3 గురు ఓసీ లు, ఇద్దరు బీసీ ( బిసి ) లు పనిచేశారు. ఒక్క ఎస్సీ ఎస్టీ కి అవకాశం రాలేదు. కారణాలు అందరికి తెలుసని అన్నారు . ప్రతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సభ్యులకు కూడా (డి ఎం ఏ సీ ) జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ల్లో రిజర్వేషన్ ఇవ్వాలి. మీడియా రంగంలో ఉండే అన్ని కమిటీ ల్లో ఈ వర్గాలకు అవకాశం ఇవ్వాలి. ఇంకా అనేక అంశాలు చర్చిద్దాం. నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేద్దాం. మీ అభిప్రాయాలు, కార్యాచరణ కు సూచనలు, సలహాలు ఇవ్వండి. ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కండి. ఈ నెంబర్ కు 9491487615 సంప్రదించాలని అయన తెలిపారు

## చలో హైదరాబాద్ చేయూత పెన్షన్‌దారుల మహాధర్నాను విజవంతం చేద్దాం

- యంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు చెన్నం స్వామి

**వారధి న్యూస్ ములుగు ప్రతినిధి :** వాజేడు మండల కేంద్రంలో యం.ఆర్ పి.ఎస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు పెన్షన్ 4016 నుండి 6000 పెంపు ఇతర చేయూత పెన్షన్ 2016 నుండి 4000 పెంపు మరియు కండరాల క్షీణిత వారికి పెన్షన్ 4016 నుండి 15000 వేల రూపాయల సాధనకై ఈ నెల నవంబర్ 26న చలో హైదరాబాద్ చేయూత దారుల మహా ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ.యంఆర్ పిఎస్,విహెచ్ పిఎస్,యంఎస్పి వ్యవస్థాపకులు. ఇందిరా పార్క్ హైదరాబాదు వస్తున్న సందర్భంగా వాజేడు మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి.. యంఆర్ పిఎస్, యంఎస్పి నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు మండల యం ఆర్ పిఎస్ సంఘ సభ్యులందరూ అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వాజేడు మండల,అధ్యక్షులు, చెన్నం.స్వామి,పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యంఆర్ పిఎస్ మండల ఉపాధ్యక్షులు,లేగల.రవి,అధికార ప్రతినిధి,బలునుపాటి.స్వామి, వాజేడు మండల అధ్యక్షులు, చిట్యాల.రాకేష్,ఉపాధ్యక్షులు పేట.సమ్మలు పాల్గొన్నారు.

## రైతాంగానికి మేలు చేసేందుకు రాజీ పడే ప్రసక్తి లేదు

- రిజర్వాయర్ నిర్మాణం పూర్తి అయితే సుమారు 10 వేల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చు.
- స్థల సేకరణ నివేదిక రాగానే తదుపరి చర్యలు.
- రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

జగిత్యాల ప్రతినిధి , వారధి న్యూస్ : రైతాంగానికి మేలు చేసే ఏ విషయంలో నైన ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం ధర్మారం మండలంలోని పత్తిపాక రిజర్వాయర్ వద్ద నూతనంగా నిర్మించనున్న పత్తిపాక రిజర్వాయర్ కి సంబంధించిన స్థలాన్ని శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యే లు విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఇరిగేషన్ అధికారులు, మండల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పత్తిపాక, మల్లాపూర్ చుట్టూ ఇతర గ్రామాలకు సాగు నీరు అందించాలన్న ఉద్దేశంలో విప్ లక్ష్మణ్, పెద్దపెల్లి, రామగుండం ఎమ్మెల్యే లు ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తం కుమార్ ల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, రైతాంగానికి సంభందించిన విషయం వల్ల వెంటనే స్పందించి రిజర్వాయర్ కి సంబంధించిన ప్రాథమిక పనులను ప్రారంభించాలనే ఉద్దేశంలో ఈ ప్రాంతానికి రావడం జరిగిందని తెలిపారు.రిజర్వాయర్ పూర్తి ఐతే సుమారు 10 వేల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని, స్థల సేకరణకు సంబంధించి నివేదిక జిల్లా కలెక్టర్ నుండి రాగానే తదుపరి చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ ఎకరాలకు సాగు నీరు అందించాలని ఉద్దేశంలో ప్రభుత్వం ఉందనీ,గత 10 నెలల నుండి విప్ లక్ష్మణ్ కుమార్ ప్రాజెక్టు నిర్మాణం గురించి కష్ట పడుతున్నారని అన్నారు. రిజర్వాయర్ కి సంబందించిన స్థలాన్ని మంత్రి పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2014 సంవత్సరం కి ముందు మన ప్రాంతానికి నీళ్ళు ఇస్తామని హామీ ఇచ్చి గత పాలకులు అట్టి హామీని మార్చిపోయారని ఆరోపించారు.గత ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించిన హరీష్ రావు ఇక్కడి దొర ఇంట్లో పడుకొని రెండు గుట్టల నడుమ రిజర్వాయర్ ఏర్పాటు చేస్తామని దానికి లక్ష్మీనరసింహ స్వామి రిజర్వాయర్ అని పేరు పెడతామని ఆరు కోట్లు మంజూరు చేసి రాడల్ సర్వే చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి అట్టి హామీని విస్మరించారని అన్నారు.మేడారం రిజర్వాయర్ ధర్మారం మండలానికి గుండెకాయ వంటిదని, రిజర్వాయర్ ఏర్పాటు వల్ల ఇటు ధర్మపురి నియోజకవర్గంతో పాటు పెద్దపెల్లి, రామగుండం నియోజకవర్గంలోని ప్రాంత రైతులకు సాగునీరు అందుతుందనే ఉద్దేశంలో మంత్రి శ్రీధర్ బాబు,సిఎం,ఉప ముఖ్యమంత్రి భట్టి ల దృష్టికి ప్రాజెక్టు నిర్మాణం గురించి తీసుకెళ్లడం జరిగిందని, దానిలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు స్థల పరిశీలనకు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన డిసెంబర్ 10వ తేదీకి వాయిదా

**వారధి న్యూస్ , కొల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 28వ తేదీకి కొల్లాపూర్ కు వచ్చే కార్యక్రమం వాయిదా పడినట్లు కాంగ్రెస్ నాయకులు ఆదివారం పేర్కొన్నారు. ఈనెల 27 28 29 తేదీలలో కొల్లాపూర్ లో నిర్వహించే ఆర్ఐడి ఉన్నత పాఠశాల కళాశాల స్వర్ణోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిన సీఎం రేవంత్ రెడ్డి అనివార్య కారణాలతో కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నారు. ఈనెల 30వ తేదీన ఉమ్మడి జిల్లా మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్న తరుణంలో కొల్లాపూర్ కార్యక్రమం వాయిదా పడినట్లు తెలిసింది. డిసెంబర్ 10వ తేదీ రోజు కొల్లాపూర్ నియోజక కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించబడతాయని అదే రోజు పెంట్లవెల్లి మండలంలో జటప్రోలు గ్రామంలో 80 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. కొల్లాపూర్ పట్టణంలో ఈ నెల 27 28 29 తేదీలలో జరగాల్సిన ఆర్ ఐ డి స్వర్ణోత్సవాలు యధావిధిగా కొనసాగుతాయని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆర్ ఐ డి అల్యూమిని నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

## భక్తుల సౌకర్యార్థం సోమశిల గ్రామానికి ప్రత్యేక భక్తులు

**వారధి న్యూస్, కొల్లాపూర్ :** కార్తీక మాసం సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి సోమశిల గ్రామానికి తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం కొల్లాపూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి సోమశిల గ్రామానికి కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఉమా శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఆర్టీసీ బస్సులో సురక్షితంగా ప్రయాణించాలని ఆయన తెలిపారు. సోమశిల గ్రామంలో లలితాంబిక సోమేశ్వర ఆలయంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా ఆలయ నిర్వహకులు భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క
- జిల్లాలో 96% పూర్తయిన కుటుంబ సర్వే, పకడ్బందీగా డేటా ఎంట్రీ నిర్వహిస్తాం
- గురుకులాలు, వసతి గృహాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి

**వారధి న్యూస్.నాగర్ కర్నూలు బ్యూరో :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో ఆదివారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవ సహాయం నాగర్ కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ సీఎంకు వివరిస్తూ నాగర్ కర్నూలు జిల్లాలోహౌచేపట్టిన సామాజిక,



ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే 96%హౌపూర్తయిందని, సర్వేలో జిల్లాలో మొత్తం 2,50,596 నివాసాలు గుర్తించగా శనివారం వరకు 2,39,321హౌ(96శాతం) నివాసాలలో సర్వే పూర్తి చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు వివరించారు. రానున్న రెండు రోజుల్లో 100% సర్వేను పూర్తి చేయడం జరుగుతుందని, ఏదైనా కుటుంబాల వారు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇంటిని తాళం వేసిన కుటుంబాలకు సమాచారం అందించి, వారి కుటుంబ సభ్యులతో వివరాలను కనుక్కొని సర్వే ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. సర్వే పూర్తయిన కుటుంబాలకు సంబంధించిన వివరాల కంప్యూటరికరణ ప్రక్రియను సజావుగా సాగేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లపై శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సర్వే వివరాలు కంప్యూటరీకరణ లో సర్వే డేటా నమోదులో తప్పులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, డేటా ఎంట్రీ వివరాల నమోదును త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా జిల్లాలో చర్యలు తీసుకుంటామన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో తగు జాగ్రత్తలను పాటించడం జరుగుతుందని కలెక్టర్ డిప్యూటీ సీఎంకు తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలు, వసతి గృహాలకు ప్రతి వసతి గృహానికి, గురుకులానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని, ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు కావలసిన సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం

భోజనం అందించడంతోపాటు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు ప్రతి వారంలో రెండుసార్లు పాఠశాలు, గురుకుల పాఠశాలు, హాస్టల్ లను తనతో పాటు అదనపు కలెక్టర్లు కూడాహౌ సందర్శిస్తున్నట్లు కలెక్టర్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు తెలియజేశారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార□ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేహౌపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందనిహౌతెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సారించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

ఫుడ్ పాయిజనింగ్ వంటిహౌ సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. నాగర్ కర్నూల్ నుండి ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని కుల సమస్యలు పరిష్కరించాలి

- నేతకాని కులాన్ని"ఏ"కేటగిరీలో చెర్చాలి
- నేతకాని కుల సమస్యల పరిష్కారానికి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత
- నేతకాని కులం వారు ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ఉత్పత్తులతో జీవనం

**వారధి న్యూస్ ములుగు ప్రతినిధి:నవంబరు24(రాజు చెన్నం) :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు గ్రామపంచాయతీ అంబేద్కర్ సెంటర్లో నేతకాని కుల సంఘం సమావేశం ఏర్పాటు చేయడం దానికి గ్రామ కమిటీ అధ్యక్షులు సొదారి రమేష్ అధ్యక్షతన వహించగా మండల అధ్యక్షులు ఆకుదారి గంగాధర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ ముఖ్య కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కావేరి చిన్నికృష్ణ సంఘం ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేతకానిలు అట్టడుగు వర్గంలో జీవిస్తూ నిత్యం డొక్కాడని జీవితాలు గడుపుతూ ఈ ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ఉత్పత్తులపై చీపురు కోపిరి తునికాకు ఇప్పపువ్వు సిల్లగింజలు ఇలా అనేకమైన అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తూ మరొకవైపు పోడు భూములు కొట్టుకొని అరకొర వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని నేతకాని ఏ కులానికి ఉప కులం కాదని మేము గోదావరికి ఇరువైపులా నీళ్లను ఆధారంగా చేసుకొని చిన్నపాటి వ్యవసాయం చేస్తూ మరో పక్క కూలి చేస్తూ జీవిస్తూ బ్రతుకులిడిస్తున్నామనీ ఆయన అన్నారు. అదేవిధంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐటిడిఏ పరిధిలో నేత కానిలు ఉన్నప్పటికీ ఏమాత్రం ఉపయోగపడటం లేదని ఆయన తెలియజేయడం జరిగింది అదేవిధంగా నేతకాని కులం వారు పూర్వం నుండి తాతల ముత్తాతల తండ్రి ఇక్కడే పుట్టడం జరిగింది గిరిజనులతో పాటు మేము కూడా అదే పని చేసుకుంటూ ఇక్కడే పుట్టి పెరిగాముగా కనుక మాకు ఐటీడీఏ ఆఫీసు నుండి నేతకాని కులం వారికి ఐదు శాతం విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు సంఘం రాష్ట్ర నాయకులు కావిరి అర్జున్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండగొర్ల పోషయ్య మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీలో నేతకాని కులానికి డైరెక్టర్ నామనేటి పదవులు అదేవిధంగా శ్రీసమ్మక్క సారక్క మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లుగా ఆ అవిధంగా ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ నేతకాని కులమునకు ఇవ్వాలని నేతకాని సంఘ సమావేశంలో తీర్మానించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది అనంతరం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ గిరిజన అభివృద్ధి సంస్థ నుండి నేతకాని కులం వారికి సబ్సిడీపైన రుణాలు ఇవ్వాలని ట్రైకార్ లోన్లు కూడా నేతకాని కులానికి ఐదు శాతం కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి సోదారి సమ్మయ్య మాజి సర్పంచ్ దొంగిరి మధుబాబు జిల్లా సంఘ నాయకులు మాట్లాడుతూ నేతకాని కులం ఏబిసిడి వర్గీకరణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచినట్లయితే మా ప్రధానమైన డిమాండ్లు ఏబిసిడి నేతకాని కులాన్ని ఏ కేటగిరిలో చేర్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం నేతకాని కులం వారు సమస్యల సాధనకు ముందుకు రావాలలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దిగొండా నరసింహారావు మావూరి వెంకటయ్య రాష్ట్ర సంఘం మీడియా ఇన్చార్జి సునార్కని సంఘం నాయకులు సాంస్కృతిక సారధి జాడి మూగన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం సంపత్ రాష్ట్ర నాయకులు గాందెర్ల వెంకటేశ్వర్లు కొండగొర్ల తిరుపతి జిల్లా సంఘం నాయకులు సొదారి రామయ్య జిల్లా సంఘం నాయకులు సొదారి మల్లయ్య జిల్లా నాయకులు సొదారి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు గజ్జల శంకర్ జిల్లా నాయకులు కొండగొర్ల దుర్గారావు యూత్ మండల నాయకులు సొదారి సమ్మయ్య యూత్ మండల నాయకులు దుర్గం లక్ష్మయ్య మండల నాయకులు మండల నాయకులు దుర్గం రాజేష్ మండల గ్రామ కమిటీ సభ్యులు తదితరులు ఈ సభలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## సర్వే వివరాలు తప్పనిసరి జిల్లా కలెక్టర్

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో వివరాలు నమోదు చేసుకొనని కుటుంబాలు ఉంటే వారి మండల పరిధిలోని ఎం.పి.డి.ఓ.లు, పట్టణంలో మున్సిపల్ కమిషనర్ లను సంప్రదించి తమ కుటుంబ వివరాలు వద్ద నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 99.8 శాతం పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంకా సర్వే లో తమ వివరాలు నమోదు చేసుకొనని కుటుంబాలు ఎం.పి.డి.ఓ లను సంప్రదించాలని, అడ్డకల్ ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 8008901092), బాలానగర్ ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 8008901006), భూత్పూర్ ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 8008901007), సీ.సీ.కుంట ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 8008901051), దేవరకద్ర ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 8008901053), హన్వాడ ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 8008901009), జడ్చర్ల ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 8008901011), కోయిల్ కొండ ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 8008901014), మహబూబ్ నగర్ ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 8008901021), మిడ్జిల్ ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 8008901022), నవాబుపేట ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 8008901023), మూసాపేట్ ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 9491377825), గండీడ్ ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 9949995465), రాజాపూర్ ఎం.పి.డి.ఓ (ఫోన్ నెంబర్ : 9912195696). మున్సిపాలిటిలలో మున్సిపల్ కమిషనర్ల వద్ద మహబూబ్ నగర్ మున్సిపల్ కమిషనర్ (ఫోన్ నెంబర్ : 7331184222), జడ్చర్ల మున్సిపల్ కమీషనర్ (ఫోన్ నెంబర్ : 7337351867), భూత్పూర్ మున్సిపల్ కమీషనర్ (ఫోన్ నెంబర్ : 8121721965) లను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## మత్స్యకారుడి వలకు చిక్కిన వింత చేపలు

**వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో:** దుందుభి నదిలో ఓ జాలరుడికి వింత చేపలు చిక్కాయి. వివరాలు ఇలా ఉన్నాయి.నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం కంసానిపల్లి సమీపంలోని దుందుభి నదిలో కంసానిపల్లి గ్రామానికి చెందిన చీమర్ల మణిందర్ రోజువారిగా చేపల వేటకు వెళ్లాడు శనివారం ఉదయం ఆయన నదిలో విసిరిన వలలో రెండు వింత చేపలు చిక్కాయి. ఒకటి పాము ఆకారంలో ఉన్న "మలగమేను" మరొకటి వింత ఆకారంలో ఉన్న చేప చిక్కింది. మలగమేను జాతికి చెందిన చేప అరుదుగా లభిస్తుందని, దాని విలువ ఎంతో ఉంటుందని తెలిసింది.

ప్రధానంగా ఔషధంగా వాడుతారు. అలాగే ఎన్నడూ చూడని వింత చేప లభించడంతో పలువురు ఆసక్తిగా తిలకించారు.

# డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలి

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేజ్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, డిపిఓ చంద్రమౌళి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తాసిల్దార్ లు, డిప్యూటీ తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు ఎంసీలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను అత్యంత జాగ్రత్తగా ఈనెల 29వ తేదీలోపు ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తాసిల్దారులందరూ తప్పనిసరిగా సోమవారం సాయంత్రం లోపు ఇంకా పూర్తికాని గృహాల సర్వేను తప్పకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి చేసిన సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేసినందుకు గాను ఒక్కో డేటా ఎంట్రీ కి ప్రభుత్వం 7 రూపాయలు చొప్పున చెల్లించాలని నిర్ణయించింది. డేటా ఎంట్రీ ప్రక్రియను ఈ 5 పని దినాలలో పూర్తి చేయు విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని, రెండు షిఫ్టులో డేటా ఎంట్రీ ప్రక్రియ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ షిఫ్ట్ 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. దానికి అవసరమైన కంప్యూటర్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట కంప్యూటర్ లను 5 రోజులకు అద్దెకు తెచ్చి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ కోసం తాసిల్దార్లు తమ మండలాల్లో లేదా పక్క మండలలోని కళాశాలలు ప్రైవేట్ పాఠశాలల ల్యాబ్ లను ఉపయోగించుకోవచ్చు అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సర్వే పత్రాలను భద్రంగా భద్ర పరచాలన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో సూపర్వైజర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా సర్వేకు సంబంధించిన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలన్నారు. డేటా ఎంట్రీ చేయడంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు అత్యంత కీలకంగా వ్యవహరించాలన్నారు. కుటుంబాల వివరాలు అంశాలవారీగా ప్రత్యేక ఫార్మేట్లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అంశాల వారిగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్లైన్లో నమోదు చేయాల్సిన బాధ్యత ఆపరేటర్లపై ఉందన్నారు. ఒక ఆపరేటర్ కు నిర్దేశించిన కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్లైన్లో వారి వివరాలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలన్నారు. వివరాలు ఆన్లైన్ నమోదు ప్రక్రియను సూపర్వైజర్లు ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. డేటా ఎంట్రీలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనేపై అధికారులకు తెలియజేయాలన్నారు. డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి

● జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి ఆలోచనలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేందుకు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం పాల్వంచలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహ ఉపాధ్యాయులు సిబ్బందికి తగు సూచనలు చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు వేడి నీరును అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వసతి గృహంలో బాలికలకు అందిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారిని దాసరి అనసూయ, ఏఎస్సి డబ్ల్యూ ఓ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ద్వారానే బానిస బతుకులకు విముక్తి

● రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**వారధి న్యూస్ మెదక్ బ్యూరో :** భారత రాజ్యాంగం ద్వారా బానిస బతుకులకు విముక్తి కలిగినదని అటువంటి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. టిజి ఓ నేత జెల్ల సుధాకర్, దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) మెదక్ జిల్లా కమిటీ ల అధ్వర్యంలో మెదక్ ఇందిరాగాంధీ స్టేడియంలో 75 ఏళ్ళ భారత రాజ్యాంగ ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య హజరై మాట్లాడుతూ కుల వివక్ష ,నేరాలకు భారత రాజ్యాంగం శిక్షలు వెస్తుందన్నారు. దేశానికి దక్షణ భారత దేశంలో రెండవ రాజధాని వుండాలని బాబాసాహెబ్ ముందు చూపుతో ప్రతిపాదన బాబాసాహెబ్ ముందు చూపు కు నిదర్శనమన్నారు. బోధించు,సమికరించు పొరాడి బానిస సంకెళ్ళ నుండి విముక్తి పొందాలన్నారు. హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజ్ గౌడ్, మాట్లాడుతు మను అధర్మ శాస్త్రం రాజ్యాంగం గా చెలమణి అయి బహుజనులను చదువుకు,ఉద్యోగాలకు,రాజకీయ అధికారం,సంపద లేకుండా చెసిందన్నారు. తొటి మనిషిని మనిషిగా చూడ నిరాకరించిందన్నారు. డాక్టర్ బి అర్ .అంబేద్క ర్ అందించి న భారత రాజ్యాంగం వల్ల విద్య,ఉద్యోగాలు ,సంపద లు వచ్చాయాన్నారు. టిఎన్ జి ఓ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేందర్, మాట్లాడు తూ భారత నేటికి కుల,మత వివక్షలు కొనసాగుతున్నాయన్నారు. నిద్రలో వున్న బిసిలు మెల్కోని రాజకీయ అధికారాన్ని సాధించుకొవాలన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం తర్వాత బిసి ల కుల గణన జరపలెదన్నారు. ప్రస్తుతం జరుపుతున్న కులగణన ద్వారా మనమెంత మందిమొ జనాభా లెక్కలు బయటకు వస్తాయన్నారు. బిసిలకు విద్య,ఉద్యోగా లలో మాత్రమే రిజర్వేషన్ లు అమలవుతున్నాయని చట్ట సభలలో రిజర్వేషన్ లు లేవన్నారు. ఇడబ్లు ఎస్ రిజర్వేషన్ పేరుతో అధిపత్య కులాలు ఎస్సీ ఎస్టీ, బిసి ల ఉద్యోగాలను దొచుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందన్నారు. భారత రాజ్యంగం వెలుగులో సమసమజా నిర్మాణానికి పునాదులు వెయాలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, మాట్లాడు తు స్వేచ్ఛ,సమానత్వం సొదరభావం ,సామాజిక,ఆర్థిక,రాజకీయ న్యాయన్ని భారత రాజ్యంగం అందించిందన్నారు. కొట్లాది మంది అణగారిన వర్గాల జివితాల్లో వెలుగులు నింపిన 75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవాన్ని పండుగుల నిర్వహించాలన్నారు. రాజ్యాంగ దినొత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.అర్.అంబెద్కర్ కాంస్య విగ్రహ కమిటి అధ్యక్షులు గంగాధర్,బహుజన నాయకులు రాచకొండ వెంకన్న,గౌడ సంఘం నాయకులు బాల్ రాజ్ గౌడ్,తెలంగాణ సాంఘిక గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, గిరిజన గురుకుల విద్యాలయం ఉపాధ్యాయయరాలు అర్చన కులకర్ణ,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి

సంజీవ్,జిల్లా కార్యదర్శి దయా సాగర్,వివిధ సంఘాల నేతలు అహ్మద్,బ్యాగరి వేణు,గరుగుల శ్రీ నివాస్,న్యాయవాది సిద్దిరాములు విశ్రాంత ఉపాధ్యాయులు రాధకిషన్, మానయ్య,కుంట బాల్ రాజు, నాగరాజు, నాంపల్లి, బొట్టు నర్సింగ్ రావు,నిజాంపేట మాజీ ఉప సర్పంచ్ బాబు,నాయక్ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. అర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించారు. ఎస్టీ గురుకుల విద్యార్థినిలు సానియా,శ్రీ లత లు రాజ్యాంగ పిఠికను ప్రతిజ్ఞ చెయించారు. ఎస్సీ గురుకుల విద్యార్థిని బార్గవి వార్తలు చదివారు. రాజ్యాంగం పై నిర్వహించిన వ్యాస ,క్విజ్ పొటిల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మెదక్ జిల్లా కేంద్రం లో అంబేద్కర్ భవనానికి ఎకరం స్థలం కేటాయించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు జెల్ల సుధాకర్, గంగన్న,నరేందర్,బొందుగుల నాగరాజు లు వినతి పత్రం సమర్పించారు. కళాకారుడు మధు అంబేద్కర్ ను స్మరిస్తూ పాటలు పాడారు.

# రామగుండం ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చి దిద్దడమే నా లక్ష్యం

● రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

**వారధి న్యూస్, గోదావరిఖని:** రామగుండం ప్రాంతాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చేందుకు స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కృషి చేస్తున్నారు. దానిలో భాగంగా ఈ ప్రాంతానికి నర్సింగ్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ కళాశాలలను జీఓ నెం.183, ఇంటిగ్రేటెడ్ స్కూల్ జీఓ నెం.ఆర్‌టీ 223, జీఓ ఆర్‌టీ నెం.190 ఎస్ఈ(ట్రెజరీ) డిపార్ట్‌మెంట్ తేది10-అక్టోబర్ - 2024న మంజూరు కావడం జరిగింది. దానిలో భాగంగా నర్సింగ్ కళాశాలకు రూ.26కోట్లు మంజూరు చేసి, 60సీట్లతో అనుమతి లభించింది. దీనిని పురస్కరించుకుని స్థానిక పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం 300మంది కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీశాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం శాసన సభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ లు, వైద్య శాఖ మాత్యులు దామోదర రాజనరసింహ ల చిత్రపటాలకు పాలాభిషేకం, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, నగర మేయర్ బంగి అనీల్ కుమార్, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, టీపీసీసీ సెక్రటరీ కాల్వ లింగస్వామి లు హాజరై మాట్లాడుతూ.. రామగుండం ప్రాంతం అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని ప్రజా శ్రేయస్సునే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న మా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పై బురద జల్లే ప్రయత్నం, మతి భ్రమించి మాట్లాడుతున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో కేజీ టు, పీజీ విద్య అని ప్రజలను మోసం చేయడం జరిగింది. అసత్య ప్రకటనలు చేసి కాలయాపన చేశారు. మా ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి, తద్వారా ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. అంతేకాకుండా రామగుండం ప్రాంతానికి వందల కోట్ల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. దానిలో భాగమే 800 మెగావాట్ల పవర్ ప్రాజెక్టుకు రూ.8500కోట్లు కేటాయించారు. దాని ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది, 3%ఇ%800 పవర్ ప్రాజెక్టుకు 2400మెగావాట్ల పవర్ ప్రాజెక్టుకు మంజూరు చేయించడం జరిగింది. ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి చొరవ తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబుకి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహలకు , రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కా న్ సింగ్ రాజ్ ఠాకూర్ కి , కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 11 మందిపై కేసు నమోదు

**వారధి న్యూస్, పాపన్నపేట :** మండల పరిధిలోని ఏడుపాయల కామన్ వద్ద నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో 11 మంది మద్యం సేవించి వాహనం నడిపినట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నామని పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవనీ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు...ఆదివారం సాయంత్రం ఏడుపాయల కమాన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించామని, మద్యం సేవించి వాహనాలు నడిపిన 11మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం భక్తుల భద్రత దృష్ట్యా ఏడుపాయల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏఎస్సై రమేష్, కానిస్టేబుళ్లు బస్వరాజు, వెంకటేష్, హోంగార్డు మల్లేశం, తదితరులున్నారు.

# రాష్ట్రంలో రైతులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా

● మహబూబాబాద్ జిల్లాలో జరిగే రైతు ధర్నాని విజయవంతం చేయాలి

● బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**వారధి న్యూస్, ములుగు ప్రతినిధి :** రాష్ట్రంలో రైతులు గిరిజనులు, దళితులు మరియు ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన తలపెట్టిన గిరిజన రైతు ధర్నాకు ఈనెల 25 సోమవారం ఉదయం 10 గంటలకు మొదలవుతుందని చలో మహబూబాబాద్ అంటూ ములుగు జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మన్ బాబు పిలుపునిచ్చారు. కావున ఇట్టి ధర్నా కార్యక్రమానికి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు మరియు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల అనుబంధ నాయకులు పట్టణ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పిఎసిఎస్ డైరెక్టర్లు మరియు గ్రామ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు అత్యధికంగా హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు.

## మావోల కథలికలపై పోలీస్ నిఘా

### వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేసిన పోలీసులు

**వారధి న్యూస్, ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా వాజేడు మండలం మండపాక 163 జాతీయ రహదారిపై ఆదివారం వాజేడు స్థానిక ఎస్ఐ రుద్రారపు హరిస్ వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతంలో మావోలు కథలికలపై పోలీసులు ప్రత్యేక ద్రుష్టి ఛత్తిస్గడ్ నుండి వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో వాజేడు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ హరీష్ సీఆర్పి యఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు ఉన్నారు.

## ప్రజల ఆరోగ్యమే గ్రామాల అభివృద్ధి

### రోటరి క్లబ్ సభ్యులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**వారధి న్యూస్, ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం శంకరాజు పల్లి గ్రామంలోని ఆదివారం ప్రభుత్వ పాఠశాలలో రోటరి క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 30 మంది వైద్యులతో సుమారు 5.000 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మీ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు గ్రామాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వారి వారి అనారోగ్య సమస్యలకు చికిత్సలు పొందారున్నారు. అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే చికిత్సలు పొందాలని నిర్లక్ష్యం చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దన్నారు. మారుమూల గ్రామాల ప్రజలకు మరింత వైద్యం చేరువ అయ్యేందుకు నావంతు కృషి చేస్తున్నాను.

**ప్రజా సేవ చేయడం అదృష్టం : మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**

ప్రజాసేవ చేయడం అదృష్టమని మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు.లక్ష్మణ్ బాబు ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఎంతోమంది ఆసుపత్రికి వెళ్తే తన వంతు సాయం చేస్తూ అండగా నిలుస్తున్నాడన్నారు. రోటరి క్లబ్ వైద్యులు తరలివచ్చి ఉచితంగా సేవలు చేయడం ఈ ప్రాంతంలోని ప్రజల అదృష్టం అని అన్నారు. అవసరమైన శాస్త్ర చికిత్సలు చేయడానికి ఇక్కడికి వచ్చిన ఆసుపత్రి వైద్యులు సానుకూలంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ అధ్యక్షుడు శారు ప్రభాకర్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ కాకులమర్రి ప్రవీణ్ కుమార్, రోటరి సభ్యులు ప్రదీప్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ ,మల్లారెడ్డి, తాడూరి రఘు, వలీ బాబా మందుల షాపుల అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, కంటి ప్రముఖ వైద్య నిపుణులు శరత్, వైద్యులు విజయ్ కుమార్, నరేష్, సతీష్, ప్రసాద్ , సుదాకర్, రాజేశ్వర్ రెడ్డి ఉత్తమ్ ప్రవీణ్, ఏ మంత్ రెడ్డి, లక్ష్మణ్, దివ్య ధాత్రి, శ్రీపాల్, చరణ్, ప్రతీక్ రెడ్డి నేహా, ప్రశాంతి మోహన్ ,ఉదయ్ భాస్కర్ రెడ్డి, పదిన పృథ్వి, అర్చన, గాయత్రి, గీతిక, ఐశ్వర్య, మండల నాయకులు కోట నరసింహులు, కుమ్మరి చంద్రబాబు. జాడి. బోజా రావు ఈశ్వర్ బాసాని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు, కార్మిక ప్రజల జీవనోపాధిని రక్షించాలి

- ప్రైవేటీకరణ ఆపాలి
- 2024 నవంబర్ 26న జరగు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి
- సంయుక్త కిసాన్ మోర్చ

**వారధి న్యూస్బి ఆత్మకూర్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ కమిటీ హాలులో ప్రెస్ మీట్ లో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య,జిల్లా కన్వీనర్లు కె రాజన్న,మేకల ఆంజనేయులు మాట్లాడుతూ అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్స్ వల్ల కనీస వేతనం , ఉద్యోగ భద్రత –సామాజిక భద్రత– ఎనిమిది గంటల పని దినం–ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేస్తున్నారు. ఈ నాలుగు కార్మిక కోడ్స్ ను రద్దు చేయాలని కార్మిక సంఘాలు సంవత్సరాలుగా పోరాడుతున్నాయి. రైతు, కార్మికుల పోరాటాల పట్ల కేంద్ర పాలకులకు ఎలాంటి స్పందన లేదు .కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ 2024 నవంబర్ 26వ తారీకున నిరసన కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలని ఎస్ కే యం, కేంద్ర కార్మిక సంఘాల వేదిక పిలుపునిచ్చాయి. విపరీతంగా పెరుగుతున్న పంటల ఖర్చు, 12–15 శాతం కంటే ఎక్కువగా ద్రవ్యోల్బణం పెరుగుతున్న పరిస్థితులలో నిత్యావసర వస్తువులను కొనుగోలు చేయలేని దుస్థితి కొనసాగుతుంది. అయినా పంటల మద్దతు ధరలను ప్రతి సంవత్సరం కేవలం 2 నుండి7 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెంచుతుంది. 2024–2025 సంవత్సరానికి మద్దతు ధరలను కేవలం 5.35 శాతం పెంచి వరి క్వింటాల్ కు 2300 నిర్ణయించింది. కానీ రైతుల డిమాండ్ ప్రకారం(సీ2ం50) పంటల పెట్టుబడి ఖర్చుకు అదనంగా 50% కలిపి మద్దతు ధరలను పెంచడం లేదు. మద్దతు ధరలను నిర్ణయించడం లేదు. కొనుగోలు హామీని కూడా ఇవ్వటం లేదు. దీనికి నిరసనగా నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం రోజున దేశవ్యాపితంగా 500 జిల్లాలలో రైతులు కార్మికులు ప్రజాసంఘాలన్నీ సంయుక్తంగా నిరసనల కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. మల్టీ నేషనల్ కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం 2024– 2025 కేంద్ర బడ్జెట్ లో డిజిటల్ వ్యవసాయ మిషన్ ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మిషన్ ద్వారా కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని పాలకులు ప్రోత్సహిస్తున్నారు. 2017 సంవత్సరంలో జిఎస్టి విధానం అమలులోకి రావడం 2019లో కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం ద్వారా రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి కేంద్రపాలకులు భంగం కలిగించారు. రాష్ట్ర ప్రభుత్వాల పన్ను హక్కులను తగ్గించింది. 2024 –2025 బడ్జెట్లో ప్రకటించిన జాతీయ సహకార విధానం కార్పొరేట్లు వ్యాపారస్తులు పంటలు కోతకు రాకముందే ముందస్తు వ్యాపార లావాదేవీలతో పంటలను తమ స్వాధీనంలో ఉంచుకునే వీలు ను కల్పిస్తుంది. దీనితో పాటు సహకార రంగంలోని రుణాలను కార్పొరేట్లకు మళ్ళించటం లో తోడ్పడుతుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్(ఐ సి ఏ ఆర్) పలు మల్టీ నేషనల్ కార్పొరేట్లతో వ్యవసాయ పరిశోధనల కోసం అనేక ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రభుత్వ రంగంలో ఎఫ్ సి ఐ, సెంట్రల్ వేర్హౌస్ కార్పొరేషన్, మార్కెట్ యార్డులను అదానీ అంబానీ వంటి కార్పోరేట్ కంపెనీలకు అద్దెకు ఇస్తున్నారు. అనేక త్యాగాలు రక్తతర్పణతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడలుగా మార్చి అమలు చేయటానికి పూనుకుంది. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కింది. పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తున్నది.సామాజిక భద్రతాకోడ్ , వృత్తి సంబంధిత రక్షణ, ఆరోగ్యము –పని పరిస్థితుల కోడులతో పిఎఫ్, ఇఎస్ఐ ,వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేస్తున్నారు. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెంచి దోపిడీకి హద్దుపద్దు లేకుండా చేసింది. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోర్టులతో బానిసత్వంలోకి నెట్టబడుతున్నారు. ప్రజలకు అందించాల్సిన ఆహారము ఆరోగ్యము విద్య ఉపాధి ఉద్యోగం వంటి ప్రధాని హక్కులను కేంద్ర ప్రభుత్వం తొలగిస్తుంది. పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలతో వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరల కారణంగా ప్రజలు నష్టపోతున్నారు .కార్పొరేట్ పన్నులు తగ్గించబడుతుండగా రైతులు కార్మికులు అప్పులబారంతో నలిగిపోతున్నారు. ఆ స్ఫూర్తితోనే 2024 నవంబర్ 26వ తారీకున దేశవ్యాప్తంగా 500 జిల్లాలలో జరిగే నిరసన కార్యక్రమాల లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో విజయవంతం చేయటానికి సహాయత్తం కావాలని పిలుపునిస్తున్నాం.

**ముఖ్యమైన డిమాండ్స్**

- అన్ని పంటలకు సమగ్ర పంటల ఖర్చుకు 50 శాతం (సీ2ం50) కలిపి చట్టబద్ధ మద్దతు ధరలను ప్రకటించాలి. చట్టబద్ధమైన కొనుగోలు హామీ నివ్వాలి.
- నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలి, కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలి.
- నెలకు రూ. 26,000 కనీస వేతనం, 10000 పెన్షన్ ఇవ్వాలి.
- రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలి.
- ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. రక్షణ, రైల్వే ,ఆరోగ్యం, విద్య విద్యుత్తును ప్రైవేటీకరించవద్దు. రైతులకు ఉచిత విద్యుత్, 300 యూనిట్స్ వరకు గృహాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి.స్మార్ట్ మీటర్లను పెట్టవద్దు.
- వ్యవసాయాన్ని కార్పోరేటైజేషన్ చేయడానికి తీసుకున్న డిజిటల్ వ్యవసాయ మిషను, జాతీయ సహకార విధానం లో భాగంగా ఐ సి ఏ ఆర్ కార్పొరేట్ కంపెనీలతో జరిగిన వ్యవసాయ పరిశోధనల ఒప్పందాలను రద్దు చేయాలి.
- భూ సేకరణ చట్టం 2013ను ,అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి.
- గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలి. రోజుకు వేతనం 600 రూపాయలు ఇవ్వాలి. ఉపాధి భద్రతను అందరికీ కల్పించాలి పెండింగ్ బకాయిలను చెల్లించాలి.
- కౌలు రైతులను గుర్తించి అన్ని పథకాలు వారికి వర్తింప చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
- పంటల బీమా పథకం అమలు చేయాలి. భీమా పథకం రైతులకు –కౌలు రైతులకు వర్తింప చేయాలి.
- అధికధరలను తగ్గించాలి. పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలి.
- మతాల మధ్య విభజన ఆపాలి. రాజ్యాంగం లో పొందుపరచుకున్న లౌకిక సాంప్రదాయాలను కాపాడాలి.
- మహిళా సాధికారతను పెంపొందించడం ద్వారా, సత్వర న్యాయం అందించే న్యాయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా పిల్లలపై మహిళలపై జరుగుతున్న అత్యాచారాల ను ఆరికట్టాలి. దళితుల,గిరిజనులపై, మైనారిటీలపై ,మహిళలపై జరుగుతున్న కిరాతకమైన దాడులను, హత్యలను అత్యాచారాలను అరికట్టాలి. విలేకరుల సమావేశంలో వనపర్తి జిల్లా నాయకులు అజయ్, వెంకటయ్య కార్మిక సంఘం నాయకుల ప్రసాద్, తెలంగాణ రైతాంగ సమితి జిల్లా నాయకులు చింతకుంట బాలయ్య, చింతకుంట మురళి, రైతులు కురుమన్న, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి సర్వం సిద్ధం

- పెద్దపల్లి ప్రాంత రైతన్నల దశబ్దాల కల నెరవేరబోతోంది
- పెద్దపల్లి ప్రాంత రైతన్నల నీటి కష్టాలు తీరనున్నాయి

**వారధి న్యూస్, గోదావరిఖని :** పత్తిపాక ప్రాజెక్టును నిర్మిస్తామని గత 10 ఏళ్ల పాటు ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన చరిత్ర మాజీ సీఎం కేసీఆర్, మాజీ భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు విమర్శించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం కోసం మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గార్లతో కలిసి ఆదివారం రోజున స్థలాన్ని పరిశీలన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఎమ్మెల్యే విజయ–రమణ రావు మాట్లాడుతూ.. జలాలను మెదక్ జిల్లాకు, సిరిసిల్ల ప్రాంతానికి తీసుకువెళ్లిన బీఆర్ఎస్ నేతలు ఈ ప్రాంత రైతాంగానికి తీరని మోసం చేశారని మండిపడ్డారు. పత్తిపాక ప్రాజెక్టు నిర్మిస్తామని స్వయంగా ఇక్కడికి వచ్చి సీఎం కేసీఆర్ ఎన్నోసార్లు ప్రకటించి మాట చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతామని ప్రకటించిన, ఈ దిశగా అడుగులు ముందుకు వేస్తోందని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు, తామంతా కలిసి సీఎం రేవంత్ రెడ్డి తో పత్తిపాక నిర్మాణం కోసం ప్రకటన చేయించడం జరిగిందని చెప్పారు. ఈ నిర్మాణం పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. దీనివల్ల పెద్దపల్లి జిల్లాలో, నియోజకవర్గంలో ఎప్పటికీ సాగునీటి సమస్య ఉండదని, జిల్లాలోని శ్రీరాంసాగర్ డి 86, డి 83 కెనాల్ ల కాల్వ చివరి ఆయకట్టు వరకు పుష్కలమైన నీరు అందించడం జరుగుతుందని, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ప్రాజెక్టుల నిర్మాణాలు జరిగాయని చెప్పారు. ఎగువ, దిగువ ప్రాజెక్టులు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత భూములకు సాగునీరు అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ప్రాజెక్టును నిర్మించిన పాపాన పోలేదని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పంటలు ఎండిపోవాల ని, ప్రాజెక్టులు నిర్మించవద్దని , తద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని బీఆర్ఎస్ నేతలు కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. వారు అలాగే ఏడుస్తూ రాజకీయంగా బొందలో కలిసిపోవడం ఖాయమ న్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి పెద్దపల్లి ప్రాంత రైతన్నల క ష్టాలను తీరుస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నీటి పారు దల శాఖ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### జిల్లాస్థాయిలో మెడల్స్ గెలుపొంది

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**వారధి న్యూస్, ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా జాకారం టిఎస్,డబ్ల్యూ,ఆర్ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సబ్ జూనియర్ పోటీలలో ఏటూర్ నాగారం మండల కేంద్రానికి చెందిన పి.సంజన స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో గోల్డ్ మెడల్, 50 మీటర్ పరుగు పందెంలో గోల్డ్ మెడల్ పి. జాహ్నవి 50 మీటర్ సిల్వర్ మెడల్, స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో సిల్వర్ మెడల్ ఎం.దేవయ్య స్టాండింగ్ బ్రాడ్ జంప్ గోల్డ్ మెడల్, 50 మీటర్ లో గోల్డ్ మెడల్ ఎం.భీమయ్య 300 మీటర్స్ పరుగు పందెంలో గోల్డ్ మెడల్ రమేష్ 300 మీటర్ పరుగు పందెంలో సిల్వర్ మెడల్ ఎం. భవాని 100 మీటర్ పరుగు పందెంలో గోల్డ్ మెడల్ ,లాంగ్ జంప్ గోల్డ్ మేడల్ అంజిత్ లాంగ్ జంప్ గోల్డ్ మెడల్, 100 మీటర్స్ లో సిల్వర్ మెడల్ సాధించారు. ప్రణీత్ కుమార్ 100 మీటర్స్ గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ సిల్వర్ మెడల్ గెలుపొందారు.ఈ జిల్లా స్థాయిలో మెడల్స్ గెలుపొందిన క్రీడాకారులు మంచిర్యాల జిల్లాలో డిసెంబర్ 01 తేదీన జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని కోచ్ పర్వతాల కుమారస్వామి, ఎండ్ కరిష్మా తెలిపారు.

# యాసంగికి సమాయత్తం

- జిల్లాలో మూడు లక్షల ఎకరాల్లో వేసవి సాగు
- యాసంగిలో కూడా వరికే ప్రాధాన్యం
- మూడు ప్రధాన పంటల వైపే మొగ్గు
- యాసంగిలోనైనా రైతుబంధు అం దేనా..?

**యాసంగి పంటకు సమయతమవుతున్నారు. ఎరువులు విత్తనాలు సిద్ధం చేసుకుంటున్నారు. అన్ని అనుకూలిస్తే యాసంగిలో బయటపడొచ్చు నన్ను ఆలోచనలో రైతులు ఉన్నారు. ఎండ తీవ్రత ఉంటుంది. అయినా రైతులు వారిపైనే ముగ్గు చూపుతున్నారు. ప్రధాన పంటగా వారిని సాగు చేయనున్నారు. మెదక్ జిల్లాలో ఐదు లక్షల పైచిలుకు ఎకరాల భూముల వ్యవసాయం ఉండగా 3.5 లక్షల పైచిలుకు వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు. ప్రధానంగా మూడు లక్షల వరి పంట సాగు చేస్తున్నారు.**

**వారధి న్యూస్ మెదక్ బ్యూరో :** జిల్లాలో వరితోపాటు మొక్కజొన్న వేరుశనగ పంటలు సాగు చేయనున్నారు. యాసంగి సీజన్ కు కావలసిన ఎరువులు వ్యవసాయ శాఖ సిద్ధం చేస్తోంది. సాగు కోసం పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గత వాన కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించలేదు ఈసారి ఏసంగిలో పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించింది ఎన్ని ఎకరాలకు సాయం అందుతుందో నేటికి ఆసక్తికరంగా మారింది. వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులు యాసంగి సీజన్కు సమయతమవుతున్నారు. గత సారి మాదిరిగానే ఈసారి కూడా ఏసంగిలో పంటలు సాగు చేయాలని భావిస్తున్నారు. అందులో భాగంగానే రైతులు పంటలు సాగు చేసేందుకు సమయత్తమవుతున్నారు. 2024-25 సంవత్సరానికి గాను యాసంగిలో మూడు లక్షల ఎకరాల్లో పంటలు సాగుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది గత సీజన్లో జిల్లాలో 3.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పలు పంటలు సాగు అయ్యాయి. గతసారితో పోలిస్తే పంటల సాగు కొంతమేర తగ్గుతుందని భావిస్తున్నారు వానాకాలం మొదట్లో వర్షాలు దెబ్బతీసిన తర్వాత ఆశించిన మేర వర్షాలు

పడ్డాయి. దీంతో భూగర్భ జలాలు పెరిగాయి. పెరిగిన భూగర్భ జలాలతో యాసంగిలో పంటల సాగు అంచనా వేస్తున్నారు.

### సీజన్ ఏదైనా వరికే మొగ్గు..

వానాకాలం... యాసంగిలో వరకే ప్రాధాన్యమిస్తున్నారు. జిల్లాలో ప్రతి సీజన్లో వారినే ప్రధాన పంటగా సాగు చేస్తున్నారు. గత వాన కాలంలో జిల్లాలో మూడు పాయింట్3. 50 లక్షల ఎకరాల వారి కాగా ఇప్పటికే 5500 టన్నులు అందుబాటులో ఉంది.డిఏపి 6వేల టన్నులకు 8 టన్నులు ఉంది.కాంప్లెక్స్ ఎరువులు ఎక్కువగా వినియోగిస్తారు.పాదారు వేల టన్నుల యాసంగి సీజన్కు అవసరం ఉంటుందని లెక్కలు వేయగా ఇప్పటికే 3,800 టన్నులు అందుబాటులో ఉంది. జిల్లాలో యాసంగి సీజన్కు 44, టన్నుల ఎరువులు అవసరం కాగా ఇప్పటికే 10,000 టన్నులు అందుబాటులో ఉంది విడుదలవారీగా ఎరువులు సమకూర్చుకునే పనిలో ఉన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు సీజన్ ప్రారంభమైన తరువాత ఎరువుల వినియోగం పెరుగుతుంది. అప్పటివరకు సగానికి పైగానే ఎరువులు సమకూర్చుకునే పనిలో ఉన్నారు. ఎరువులతో పాటు విత్తనాలు కూడా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది...

### యాసంగిలోనైనా పెట్టుబడి సహాయం అందే నా...

పంటలు సాగు చేసేందుకు అవసరమైన పెట్టుబడుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.గత వానకాలం పంటలకు ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించలేదు.ఈసారి యాసంగికి పెట్టుబడి సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఎన్ని ఎకరాలకు కట్టెలు చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.గత ప్రభుత్వం ఎకరాకు 10. వేల చొప్పున సహాయం అందించి.దీనిని కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రకటించింది. కథయా సింగ్ లో పెట్టుబడి అందించిన గత ప్రభుత్వం ఇచ్చిన విధంగానే ఎకరాకు రూ. 10. చొప్పున పంపిణీ చేసింది. వాన కాలంలో మాత్రం పెట్టుబడి సహాయానికి బ్రేక్ పడింది. జిల్లాల వారీగా రైతుల అభిప్రాయాలు కూడా తీసుకున్నారు. 10 ఎకరాల వరకు పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ వచ్చింది.దీనిపై ప్రభుత్వం మంత్రులతో కూడిన కమిటీని కూడా ఏర్పాటు చేసింది. కమిటీ ఎన్ని ఎకరాలకు సిఫార్సు చేస్తుందనేది వేచి చూడాలి..సన్న.. చిన్న కారు రైతులందరికీ ప్రయోజనం చేకూరాలంటే 10 ఎకరాల వరకు వర్తింపజేయాలనేది డిమాండ్.నెలకొంది కొండలు గుట్టలకు సంబంధించిన భూములకు నిలుపుదల చేస్తారని ప్రచారం కూడా ఉంది.సాగు భూములకే వర్తింపజేస్తారని మాట వినిపిస్తోంది.ఈసారి డిసెంబర్లో యాసంగి పెట్టుబడులకి సహాయం అందిస్తామని ఇటీవల సీఎం ఎలిమల రేవంత్ రెడ్డి వెల్లడించిన విషయము తెలిసిందే.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఇదే విషయం స్పష్టం చేశారు.మరికొన్ని రోజుల్లో పెట్టుబడి సాయంపై క్లారిటీ రానుంది. మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రతి సీజన్లో ఎప్పటినుంచి ఎన్ని ఎకరాలకు ఎంత మేరా సహాయం అందిస్తారనేది వేచి చూడాలి.

## విలువ

ధనిక పేద భావం దుస్తులతో ఎలా తెలుస్తుంది
పరోపకారి జీవితం పూలవనంగా తోస్తుంది
పొద్దు తిరుగుడుపై ఉదయించే రవిబింబంలా
నిజస్నేహం వలనే జీవితవిలువ నిలుస్తుంది

జీవిత మధ్యలో ఎవరో నీకు ఎదురవుతారు
నీ జీవితపు కాంతులు నింపడానికి
ఎవరి జీవితపు ఆనందమైన ఇతరుల
అనుభూతులతో పూర్ణమైతే అదే కదా స్నేహం

ఎవరైతే కాలాన్ని బంగారములా భావిస్తారో
ఎవరైతే గమ్యాన్ని బహుమతిలా స్వీకరిస్తారో
హృదయాలలో ధైర్యం కొలువగును
ఎవరైతే జీవితాన్ని ప్రేమించగలరో

ఆలోచనసూయలు సహాయసానుభూతులు
అన్నీయు సుఖదుఃఖ కారకాలు
కష్టాలను అంగీకారించే వాళ్లకే కదా సుఖాలు
దినదినం దుఃఖించే వాళ్లకే కదా కొత్త ఉదయం

డా.ఐ.చిదానందం
చరవాణి - 8801444335

# ఐపీఎల్ వేలం

## రిషభ్ పంత్‌కు రికార్డు ధర

### రూ.27 కోట్లకు సొంతం చేసుకున్న లఖ్‌నవూ

### శ్రేయస్‌ను రూ.26.75 కోట్లకు కొనుగోలు చేసుకున్న పంజాబ్ కింగ్స్

ఐపీఎల్ వేలంలో భారత యువ ఆటగాడు రిషభ్ పంత్‌పై కాసుల వర్షం కురిసింది. అతను ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర దక్కించుకున్న ఆటగాడిగా నిలిచాడు. లఖ్‌నవూ ఏకంగా రూ.27 కోట్లకు సొంతం చేసుకుంది. పంత్ కోసం లఖ్‌నవూ, బెంగళూరు తీవ్రంగా పోటీపడ్డాయి. చివరకు లఖ్‌నవూ రికార్డు ధరకు అతడిని దక్కించుకుంది. టీమ్‌ఇండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా భారీ ధర పలికాడు. శ్రేయస్‌ను పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్లకు సొంతం చేసుకుంది. కనీస ధర రూ.2 కోట్లు ఉన్న అతడి కోసం కోల్‌కతా, దిల్లీ పోటీపడ్డాయి. తర్వాత పంజాబ్ రేసులోకి వచ్చింది. చివరకు రూ.26.75 కోట్లకు పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. కనీస ధర రూ.2 కోట్లు ఉన్న భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను రూ.18 కోట్లకు పంజాబ్ కింగ్స్ దక్కించుకుంది. మొదట్లో చెన్నై సూపర్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్ అతడి కోసం తీవ్రంగా పోటీ పడ్డాయి. మధ్యలో గుజరాత్, బెంగళూరు, రాజస్థాన్ కూడా అతడి కోసం బిడ్

వేశాయి. ఆ తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ రంగంలోకి దిగాయి. చివరకు

### అర్ష్‌దీప్‌ను రూ.18 కోట్లకు కొనుగోలు చేసుకున్న సన్‌రైజర్స్

పంజాబ్ ఆ ధరకు అర్ష్‌దీప్‌ను ఆర్టీఎంతో తీసుకుంది. యువ వికెట్‌కీపర్ జితేశ్ శర్మ (బెంగళూరు- రూ.11 కోట్లు), పేసర్ నటరాజన్ (దిల్లీ- రూ.10.75 కోట్లు)కూ అంచనాలకు మించిన ధర దక్కింది. సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రూ.9.75 కోట్లకు పాత జట్టు చెన్నై సూపర్ కింగ్స్ సొంతమయ్యాడు. విదేశీ క్రికెటర్లలో బట్లర్ (గుజరాత్- రూ.15.75 కోట్లు), హేజిల్‌వుడ్ (బెంగళూరు- రూ.12.50 కోట్లు), ఆర్చర్ (రాజస్థాన్- రూ.12.50 కోట్లు), బౌల్ట్ (ముంబయి- రూ.12.50 కోట్లు), ఫిల్ సాల్ట్ (బెంగళూరు- రూ.11.50 కోట్లు), స్టాయినిస్ (పంజాబ్- రూ.11 కోట్లు), రబాడ (గుజరాత్- రూ.10.75 కోట్లు), నూర్ అహ్మద్ (చెన్నై- రూ.10 కోట్లు)కు ఎక్కువ ధర దక్కింది.

**వెంకటేశ్ అయ్యర్‌కు జాక్‌పాట్:**

పేస్ ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ జాక్‌పాట్ కొట్టాడు. అతణ్ని అట్టిపెట్టుకోని కోల్‌కతా వేలంలో అనూహ్య ధర చెల్లించి తిరిగి సొంతం చేసుకుంది. గత సీజన్‌లో రూ.8 కోట్లు పొందిన అతను ఇప్పుడు ఏకంగా రూ.23.75 కోట్లు ఖాతాలో వేసుకున్నాడు. చాహల్ కోసం ఊహించని విధంగా పంజాబ్ కింగ్స్ రూ.18 కోట్లు ఖర్చు చేసింది. తొలి రోజు మొదట వేలానికి వచ్చిన పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కూ మంచి ధర లభించింది. రూ.18 కోట్లకు అతణ్ని పంజాబ్ కింగ్స్ తిరిగి సొంతం చేసుకుంది.

**గుజరాత్‌కు సిరాజ్**

2018 నుంచి ఈ ఏడాది వరకూ ఆర్సీబీకి ఆడిన హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్ వచ్చే సీజన్ నుంచి గుజరాత్ టైటాన్స్ తరపున బరిలో దిగబోతున్నాడు. ఈ టీమ్‌ఇండియా ఫాస్ట్‌బౌలర్ కోసం గుజరాత్ రూ.12.25 కోట్లు ఖర్చు చేసింది. మరోవైపు ఇషాన్ కిషన్ (రూ.11.25 కోట్లు), మహమ్మద్ షమి (రూ.10 కోట్లు) కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీగానే వెచ్చించింది. ఇక తొలి రోజు వేలంలో డేవిడ్ వార్నర్, బెయిర్‌స్టో, దేవ్‌దత్ పడిక్కల్, పియూష్ చావ్లాను ఏ జట్టూ కొనుక్కోలేదు.

# ఆస్ట్రేలియా టార్గెట్ @534 పరుగులు

### సెంచరీలతో కదం తొక్కిన జైస్వాల్, కోహ్లి

### ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయిన ఆసీస్

పెర్త్: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియాకు టీమ్‌ఇండియా 534 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఓవర్‌నైట్ స్కోరు 172/0తో మూడో రోజు ఆటను కొనసాగించిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌ను 487/6 స్కోరు వద్ద డిక్లేర్డ్ చేసింది. యశస్వి జైస్వాల్ (161) దంచికొట్టగా.. విరాట్ కోహ్లి (100లిబీ 143 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీతో ఆకట్టుకున్నాడు. కేఎల్ రాహుల్ (77) పరుగులు చేశాడు. నితీశ్ రెడ్డి (38బీ 27 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆకట్టుకున్నాడు. ఆసీస్ బౌలర్లలో నాథన్ లైయన్ రెండు, స్టార్క్, హేజిల్‌వుడ్, కమిన్స్, మిచెల్ మార్ష్ తలో వికెట్ పడగొట్టారు. కోహ్లి 16 నెలల తర్వాత టెస్టుల్లో శతకం బాదడం విశేషం. ఆస్ట్రేలియాలో కోహ్లికి ఏడో శతకం. కంగారుల గడ్డపై అత్యధిక సెంచరీలు చేసిన భారత ఆటగాడిగా విరాట్ రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు ఈ రికార్డు సచిన్ తెందూల్కర్ (6 సెంచరీలు) పేరిట ఉండేది. ఈ సెంచరీతో సచిన్ రికార్డును కోహ్లి బ్రేక్ చేశాడు. సెకండ్ ఇన్నింగ్స్ ఆరంభించిన ఆసీస్‌కు భారత పేసర్లు ఆరంభంలోనే వరుస షాక్‌లు ఇచ్చారు. తొలి ఓవర్‌లోనే మెక్‌స్వినీ (0)ని బుమ్రా వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. నైట్ వాచ్‌మెన్‌గా వచ్చిన పాట్ కమిన్స్ (2) సిరాజ్ బౌలింగ్‌లో స్లిప్‌లో కోహ్లికి చిక్కాడు. మార్నస్ లబుషేన్ (3)ని బుమ్రా ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. దీంతో ఆసీస్ 12/3తో పీకల్లోతు కష్టాల్లో పడటంతో, భారత్ మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. నాలుగో రోజు ఆరంభంలోనే మరిన్ని వికెట్లు తీస్తే రెండు సెషన్లలోపే మ్యాచ్ ముగిసే అవకాశముంది.

# పెర్త్‌కు చేరుకున్న రోహిత్ శర్మ

పెర్త్: భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియాలో అడుగు పెట్టాడు. అతని భార్య రితికా మగబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. దీంతో పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టుకు అందుబాటులో లేడు. రోహిత్ స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రా సారథిగా వ్యవహరిస్తున్నాడు. తొలి టెస్టు మూడో రోజు ఆట జరుగుతున్న సమయంలోనే రోహిత్ పెర్త్‌కు చేరుకోవడం గమనార్హం. దీంతో రెండో టెస్టులో అతడు ఆటడం ఖాయమని తెలుస్తోంది. డిసెంబర్ 6 నుంచి 10 వరకు అడిలైడ్ వేదికగా ఆ మ్యాచ్ జరగనుంది. అంతకుముందే ప్రైమ్ మినిస్టర్స్ జట్టుతో కాన్‌బెర్రా వేదికగా వార్మప్ మ్యాచ్‌లో భారత్ ఆడనుంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 1 వరకు రెండు రోజుల వార్మప్ మ్యాచ్‌లో రోహిత్ ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఆసీస్ పిచ్‌లపై అవగాహన తెచ్చుకొనేందుకు వీలుంటుంది.

# దేవియాని గ్లామర్ షో

టాలీవుడ్ నటి దేవియాని శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు 'భానుమతి రామకృష్ణ' మూవీతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి తన అందం, అభినయంతో ప్రేక్షకులను మెప్పించింది. ఆ తర్వాత రొమాంటిక్, సైతాన్, సేవ్ ది టైగర్స్, వంటి సీరిస్‌లతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. ప్రజెంట్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వరుస పోస్టులతో సోషల్ మీడియాలో మంట పెడుతుంది. బికినీ ధరించి తన అందాలను చూపిస్తూ కుర్రకారుకి నిద్ర లేకుండా చేస్తుంది. తాజాగా, బ్లాక్ బికినీ ధరించిన దేవియాని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. ఈ పోస్ట్‌కి "నేను రూల్ బుక్ ప్రకారం వెళ్లను" అనే క్యాప్షన్ జత చేసింది. ఇక ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు బోల్డ్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రజెంట్ దేవియాని పోస్ట్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.

# నా మాజీ కోసం ఖరీదైన గిఫ్టులు కొన్నా : సమంత

'సిటడెల్ హనీ బన్నీ' ప్రమోషన్స్‌లో భాగంగా వరుణ్ ధావన్‌తో కలిసి సరదా చిట్‌చాట్‌లో పాల్గొన్నారు సమంత. 'స్పైసీ రాపిడ్ ఫైర్'లో ఎదుటి వ్యక్తి అడిగిన ప్రశ్నకు ఇష్టమైతే సమాధానం చెప్పాచ్చు. లేదంటే పచ్చిమిర్చి తినాల్సి ఉంటుంది. "అవసరం లేకపోయినా మీరు అత్యధిక మొత్తంలో దేని కోసం ఖర్చుపెట్టారు?" అని వరుణ్ ధావన్ ప్రశ్నించగా.. "నా మాజీకి ఇచ్చిన ఖరీదైన కానుకులు" అని బదులిచ్చారు సమంత. "ఎంత ధర ఉంటుంది?" అని అడగ్గా.. "కాస్త ఎక్కువే.. ఇక కొనసాగిద్దాం" అంటూ ముగించారు. అయితే.. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఆమె ఎవరి గురించి ఇలా మాట్లాడారు..? అని చర్చించుకుంటున్నారు. ఇక ఈ రాపిడ్ ఫైర్‌లో "ఇక్కడికి రావడానికి ముందు మీరు ఎవరికి మెసేజ్ చేశారు? ఆ సందేశాన్ని పైకి చదివి వినిపిస్తారా?" అని వరుణ్ ప్రశ్నించగా.. బదులు చెప్పడానికి ఇష్టపడని సామ్ పచ్చిమిర్చి తిన్నారు. "హనీ బన్నీ షూట్ సమయంలో నా గురించి ఎవరితోనైనా గాసిప్స్ చెప్పావా?" అని అడగ్గా.. "లేదు. ఏదైనా అంటే నీతో డైరెక్ట్‌గా చెప్పేదాన్ని" అని చెప్పారు. ఇదే ప్రశ్నకు వరుణ్ స్పందిస్తూ.. "నేను, రాజ్ అండ్ డీకే.. నీ గురించి ఎక్కువగా గాసిప్స్ మాట్లాడుకునేవాళ్లం" అని నవ్వులు పూయించారు.

# 'కల్కి 2'.. 35 శాతం షూట్ చేశాం : స్వప్నదత్

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో తెరకెక్కిన సూపర్ హిట్ మూవీ 'కల్కి 2898 ఏడీ'. దీనికి కొనసాగింపుగా 'కల్కి 2' రానున్న విషయం తెలిసిందే. ఈ సినిమా విశేషాలు తెలుసుకునేందుకు సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గోవాలో జరుగుతోన్న 'ఇఫ్ఫీ' వేడుకల్లో చిత్ర నిర్మాతలు స్వప్న- ప్రియాంక.. దీని షూటింగ్ గురించి స్పందించారు. కల్కి 2898 ఏడీ'తో పాటే సీక్వెల్‌కు సంబంధించిన షూట్‌ను కొంతమేర తీసినట్లు చెప్పారు. పార్ట్ 2కు సంబంధించి 35 శాతం షూట్ జరిగిందని వివరించారు. గోవా వేదికగా జరుగుతోన్న 'ఇఫ్ఫీ' వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు సినిమాకు ప్రపంచ వ్యాప్తంగా లభిస్తోన్న ఆదరణ చూస్తుంటే గర్వంగా ఉందని తెలిపారు.